# క్రైమ్ మిర్రర్®
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
15-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 55

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## లోకేష్‌పై గురి!

మంగళగిరిలో వైయస్సార్ కుటుంబ సభ్యుడి పోటీ

బలమైన వ్యూహంతో జగన్మోహన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి పై దృష్టి పెట్టిందా? జగన్మోహన్ రెడ్డి బలమైన వ్యూహంతో ముందుకు వెళుతున్నారా? ఎప్పటికప్పుడు

మిగతా 2లో



## పొన్నం మరో వివాదం!

బండి సంజయ్ కొడుకు కేసుపై

స్పందించిన తీరుతో మంత్రిపై విమర్శలు

ఇరకాటంలో పడ్డ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ

నష్ట నివారణ చర్యలు చేపట్టిన పీసీసీ చీఫ్

పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని

పార్టీకి, ప్రభుత్వానికి సంబంధంలేదన్న మహేశ్ గౌడ్

పీసీసీ చీఫ్ పై పొన్నం అనుచరుల మండిపాటు

- మిగతా 2వ పేజీలో

## కాంగ్రెస్‌కు దగ్గరగా జగన్!

రాహుల్ గాంధీకి సాక్షి మీడియాలో ఎనలేని ప్రాధాన్యం

ప్రధాని నరేంద్ర మోడీ

పొదుపు పిలుపుపై

వైసీపీ సెటైర్లు

బిజెపితో దాదాపు కటీఫ్



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ అధినేత బిజెపికి దూరంగా జరిగిపోవాలని చూస్తున్నారా? పూర్తిగా కటీఫ్ చెప్పాలని భావిస్తున్నారా? కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కరపత్రంగా ఉన్న సాక్షిలో ఇప్పుడు కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీకి ఎనలేని ప్రాధాన్యం దక్కింది. తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు రాహుల్ గాంధీ. విజయ్ తో రాహుల్ గాంధీ కెమిస్ట్రీ గురించి సాక్షి మీడియాలో పతాక శీర్షికన కథనాలు రావడం విశేషం. దీంతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతోంది.

- మిగతా 2వ పేజీలో



## అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్!

ఆరు నెలల్లోగా చెల్లింపులు

అధ్యయనానికి ముగ్గురు సభ్యులతో కమిటీ

ఏపీ క్యాబినెట్లో సీఎం చంద్రబాబు నిర్ణయం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్. బాధితులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు ఏపీ క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు. ఆరు నెలల లోగా బాధితులందరికీ చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ మేరకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు.



## బెంగళూరుకు ధీటుగా భాగ్యనగరం!

భాగ్యనగరం శరవేగంగా విస్తరిస్తోంది. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద నగరంగా అవతరిస్తోంది. ఈ క్రమంలో అనేక రకాల సవాళ్లు ఎదురవుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి నగరంలో దాహం కష్టాలు మొదలయ్యాయి. మరోవైపు విపరీతంగా వాహనాలు పెరగడంతో ట్రాఫిక్ సవాళ్లు ఎదురవుతున్నాయి. దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.

ట్రాఫిక్ చిక్కులతో కష్టం

రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం

2050 విజన్ తో తెలంగాణ ప్రభుత్వం

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ 2050 పేరిట రూ.4 లక్షల కోట్ల భారీ వ్యూహాన్ని ఖరారు చేసింది. భవిష్యత్తులో ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

**పెరిగిన ప్రాధాన్యత:** రాష్ట్ర విభజన తరువాత కూడా హైదరాబాద్కు ఎంత మాత్రం ప్రాధాన్యత తగ్గలేదు. దక్షిణ భారతదేశానికి



2లో

## బొత్స ఔట్!?

శాసనమండలిలో వైసిపి పక్ష నేత నుంచి వైదొలగనున్న సీనియర్ నాయకుడు

ఆయన స్థానంలో వరుదు కళ్యాణి

జగన్ కీలక నిర్ణయం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొనుందా? శాసనమండలిలో

## కేరళ సీఎం గా సతీషన్!

పది రోజుల ఉత్కంఠకు తెర

పార్టీ శ్రేణుల వ్యతిరేకంతో కేసి వేణుగోపాల్ కు నో ఛాన్స్



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** కేరళ కాంగ్రెస్ రాజకీయాలకు ఎట్టకేలకు ఎండ్ కార్డు పడింది. అనూహ్య పరిణామాల నడుమ కేరళ నూతన ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరు ఖరారు అయింది. గత పది రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ముఖ్యమంత్రి పదవి కోసం ఇద్దరు

## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

జొన్న, మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొంటోంది

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

3లో

**భద్రాద్రి కొత్తగూడెం, (క్రైమ్ మిర్రర్):** స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను కేందప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం రైతులను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. దళారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం మొక్కజొన్న, జొన్నలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.



## నీట్-యూజీ 2026 రద్దు... మోడీ సర్కార్ ఫెయిల్

మోడీ హయాంలోనే 93 పేపర్లు లీక్

ఆందోళనలో రెండు కోట్ల మంది విద్యార్థులు

కేంద్రం తీరుపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నీట్-యూజీ2026 రద్దు... మోడీ ప్రభుత్వ నియంతృత్వ... నిరంకుశ నిర్ణయమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వఏకపక్షరద్దుతో యువత భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గతపదేండ్లుగాప్రధాని మోడీ హయాంలో93పేపర్లు లీక్ అయ్యాయని ఆగ్రహంవ్యక్తం చేశారు. దీంతో రెండు కోట్ల మంది విద్యార్థులు ఆందోళన చెందుతు న్నారని అన్నారు. పేపర్ లీక్ జరిగితే కనీసం సంబంధిత మంత్రిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిన పెద్ద నోట్ల రద్దు వంటిదేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత, నిర్లక్ష్యపూరితమైన ఈ నిర్ణయం దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందన్నారు.






# బెంగళూరుకు ధీటుగా భాగ్యనగరం!

(మొదటి పేజీ తరువాయి)

తలమానికంగా నిలుస్తోంది భాగ్యనగరం. ఈ తరుణంలో బెంగళూరు నగరానికి మించి ట్రాఫిక్ చిక్కులు ఎదురవుతుండడంతో ఆందోళన నెలకొంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మార్చేందుకు ఓ మెగా ప్లాన్స్ సిద్ధమైంది. మెట్రో రైలు నెట్వర్క్ ను ప్రస్తుతం ఉన్న స్థాయి నుంచి 2050 నాటికి 556 కిలోమీటర్లకు విస్తరించడం... ఎం ఎం టి ఎస్ నెట్వర్క్ ను 336 కిలోమీటర్లకు పెంచడం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన అంశాలు.

**రియల్ ఎస్టేట్ రంగం..**

తెలంగాణలోనూ.. అందులో హైదరాబాద్ అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ కీలకం. కానీ హైదరాబాదులో ట్రాఫిక్ ప్రధాన అడ్డంకిగా ఉండడంతో రియల్ ఎస్టేట్ వృద్ధికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. అందుకే ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టి సారించింది. కేవలం రోడ్ల విస్తరణతోనే సమస్యకు పరిష్కారం దొరకదని అంచనాకు వచ్చింది. అండర్ పాస్ లు, సర్ఫేస్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల తో కూడిన మల్టీ మోడల్ రవాణా వ్యవస్థను. ముఖ్యంగా ఐటీ కారిడార్, ఇతర రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బస్సు లేన్లు, ఐస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టం కోసం.. సుమారు 48 కిలోమీటర్ల మేర కారిడార్లను ఈ ప్లాన్ లో ప్రతిపాదించారు.

**రైలు ప్రాజెక్టుల విస్తరణ..**

ప్రధానంగా రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందాలంటే కనెక్టివిటీ ముఖ్యం. ఇప్పటికే రెండు విడతల్లో భాగ్యనగరంలో మెట్రో విస్తరణ జరిగింది. ఇప్పుడు మూడో దశ విస్తరణలో భాగంగా.. శంషాబాద్ విమానాశ్రయం నుంచి కొత్తగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను అనుసంధానించాలని నిర్ణయించారు. నగరం చుట్టూ ఏడు ప్రధాన ప్రాంతాల్లో ఇంటర్ స్టేట్ బస్సు టెర్మినల్స్, ట్రక్ టెర్మినల్స్ నిర్మించడం ద్వారా.. నగరంలోనికి భారీ వాహనాలు రాకుండా నియంత్రించాలని చూస్తున్నారు. 2050 విజన్ తో ముందుకు వెళ్తోంది రాష్ట్ర ప్రభుత్వం. త్వరగా వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తే హైదరాబాద్ సేఫ్ జోన్ లో ఉంటుంది.

# బొత్స ఔట్!?

వైసిపి పక్ష నేత మారనున్నారా? బొత్స ను ఆ పదవి నుంచి తప్పించనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. గత కొంతకాలంగా రాజకీయంగా బొత్స సైలెంట్ గా ఉన్నారు. అయితే అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. అందుకే ఆయన స్థానంలో కొత్తవారిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేస్తారని తెలుస్తోంది.

**జగన్ ను కలిసిన కుటుంబ సభ్యులు..**

ఇటీవల విదేశీ పర్యటనకు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి బెంగళూరు వచ్చారు. అక్కడ నుంచి తాడేపల్లి కి చేరుకున్నారు. పార్టీ సీనియర్లతో వరుసగా భేటీలు నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో బొత్స కుటుంబ సభ్యులు జగన్మోహన్ రెడ్డిని కలిసినట్లు ప్రచారం నడుస్తోంది. మొన్న మధ్యన అస్వస్థతతో ఆయన హైదరాబాదులోని ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. అక్కడ చికిత్స పొంది వచ్చి మళ్లీ శాసనమండలి సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో మరోసారి అస్వస్థతకు గురయ్యారు. అయితే బొత్సకు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. అందుకే కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. గతంలో ఆయన సొంత నియోజకవర్గ చీపురుపల్లిలో కార్యక్రమంలో పాల్గొనగా కుప్పకూలిపోయారు. ఆయన అనారోగ్యంపై విపరీతమైన వార్తలు వస్తున్న తరుణంలో.. క్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకుంటున్నారు అన్న ప్రచారం సాగుతోంది.

**విపరీతమైన పోటీ..**

ఒకవేళ బొత్స శాసనమండలిలో వైసీపీ పక్ష నాయకుడిగా తప్పుకుంటే.. ఆయన స్థానంలో ఎవరు ఉంటారు అనేది ఒక ప్రశ్న. అయితే గతంలో లేళ్ల అప్పిరెడ్డి ఉండేవారు. మరోవైపు తలసీల రఘురాం సైతం ఆ పదవిని ఆశిస్తున్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం వరుదు కళ్యాణి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఉత్తరాంధ్రకు చెందిన బిసి మహిళా నేతగా వరుదు కళ్యాణి ఉన్నారు. శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాయిస్ను బలంగా వినిపిస్తున్నారు. ఆమెకు ఛాన్స్ ఇస్తే ఉత్తరాంధ్రకు అవకాశం ఇచ్చినట్టు అవుతుంది. ఆపై బీసీ మహిళా నేత కావడంతో కలిసి వస్తుంది అనేది అధినేత అభిప్రాయంగా సమాచారం. చూడాలి మరి ఎలాంటి నిర్ణయం ఉండబోతుందో..

# కేరళ సీఎం గా సతీషన్!

నేతల మధ్య బలమైన పోటీ జరిగింది. సీనియర్ నేత కేసి వేణుగోపాల్ వర్సెస్ ఇప్పటివరకు ప్రతిపక్ష నేతగా ఉన్న సతీషన్ పోటీ పడ్డారు. అయితే క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరాయంగా పోరాడుతున్న సతీషన్ వైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మొగ్గు చూపారు.

**ఆయనకిస్తే తీవ్ర వ్యతిరేకత..**

కేసి వేణుగోపాల్ పేరు చివరి వరకు వినిపించింది. కానీ ఆయనను ముఖ్యమంత్రి చేస్తే పార్టీలోని రాష్ట్రస్థాయి నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చి ప్రమాదం ఉందని హై కమాండ్ ఒక అంచనాకు వచ్చింది. పార్టీలో అంతర్గత తిరుగుబాటు వచ్చే అవకాశాన్ని ముందుగానే పసిగట్టింది. రాష్ట్ర రాజకీయాల్లో పట్టున్న సతీషన్ వైపే మొగ్గు చూపక తప్పలేదు. అందుకే ముఖ్యమంత్రిగా ఆయన పేరును ప్రకటించింది. కేసి వేణుగోపాల్ కు వ్యతిరేకంగా మల్లపురం నుంచి తిరువనంతపురం వరకు ఉన్న స్థానిక నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. బాహటంగానే గళం ఎత్తారు. దీంతో కాంగ్రెస్ హై కమాండ్ అప్రమత్తం అయ్యింది. సతీషన్ నాయకత్వంలోనే పార్టీ శ్రేణులు ఐక్యంగా ఉండగలవని భావించి ఈ నిర్ణయానికి వచ్చారు. కేరళలో పార్టీ గెలుపు వెనుక ఆయన కృషి ఉందని గుర్తించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

**కొత్త తరానికి బాధ్యతలు**

కేరళలో కొత్త రాజకీయ శకం ప్రారంభం అయింది. సతీషన్ ఎంపిక ద్వారా కేరళలో కాంగ్రెస్ కొత్త తరం నాయకత్వానికి తెరలేపింది. కేసి వేణుగోపాల్ ను ఢిల్లీ కేంద్రంగా ఉన్న జాతీయ రాజకీయాలకు పరిమితం చేయాలని భావిస్తోంది. రాష్ట్ర పాలనా బాధ్యతలను స్థానిక నేతలకు అప్పగించడం ద్వారా పార్టీని ఐక్యంగా ఉంచుకోవాలని చూస్తోంది. సతీషన్ ఎంపికపై పార్టీ వర్గాల్లో సంతృప్తి కనిపిస్తోంది. కెసి వేణుగోపాల్ వంటి సీనియర్ల సేవలను జాతీయ స్థాయిలో వినియోగించడం ద్వారా సముచిత స్థానం కల్పించింది కాంగ్రెస్ హై కమాండ్. తీవ్ర వర్గ పోరు నడుమ కేరళలో ముఖ్యమంత్రి పదవి ఎంపిక చేయడం అనేది పెద్ద చర్య. దానిని విజయవంతంగా పూర్తి చేయగలిగింది కాంగ్రెస్ హై కమాండ్.

# అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్!

తప్పకుండా అగ్రిగోల్డ్ బాధితుల సమస్యకు పరిష్కార మార్గం చూపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. అగ్రిగోల్డ్ ఆస్తులకు సంబంధించి వేలం వేసి.. వాటి ద్వారా వచ్చే సొమ్మును బాధితులకు ఇవ్వాలని సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు అధికారులు భావిస్తున్నారు.

**దశాబ్దాల సమస్య..**

అగ్రిగోల్డ్ అనేది దశాబ్దాల సమస్య. అధికారంలోకి వచ్చిన వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక పెద్దగా పట్టించుకోలేదు. దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలు అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సి ఉంది. కానీ పది లక్షల మంది వరకు 905 కోట్ల రూపాయలను చెల్లించి చేతులు దులుపుకున్నారు. 20వేల రూపాయల కంటే ఎక్కువ కట్టిన వారికి ఎటువంటి న్యాయం జరగలేదు. అటువంటివారు రాష్ట్రంలో ఆరున్నర లక్షల మందికి పైగా ఉన్నారు. వారికి దాదాపు 3 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. అయితే అగ్రిగోల్డ్ మోసానికి గురైన చాలామంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. వందలాదిమంది సహజ మరణాలు పొందారు.

**పెద్ద ఎత్తున ఆస్తులు:** దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అగ్రిగోల్డ్ సంస్థకు పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నాయి. వీటిలో 90 శాతానికి పైగా ఆస్తులను టిడిపి హయాంలోనే జిప్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిస్సాలో 21, 642 ఎకరాల భూములు, లక్ష 7981 చదరపు గజాల స్థలాలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం చూస్తే మొత్తం మూడు వేల ఎనిమిది వందల కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని 2012లోనే అంచనా వేశారు. ఇప్పుడు అది మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే వాటిని విక్రయించడం ద్వారా బాధితులకు చెల్లింపులు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఒక కొత్త కమిటీని ఏర్పాటు చేసింది.

# పొన్నం మరో వివాదం!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ కాంగ్రెస్ లో విభేదాలు బయటపడుతున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ పై నమోదైన పోక్సో కేసు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ మధ్య వివాదం రేగింది. అయితే దీనిని ఇద్దరి మధ్య వివాదం అనడం కన్నా.. మంత్రి పొన్నం మరోసారి వివాదంలో తలదూర్చారనడం బాగుంటుందేమో! మంత్రి హోదాలో పొన్నం చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి హోదాలో మహేశ్ గౌడ్ స్పందించారు. దీంతో ఈ అంశం వివాదానికి దారి తీసింది. గతంలో ఓసారి సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై కూడా పొన్నం నోరుజారి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. బండి సంజయ్ కుమారుడు.. బండి భగీరథ్ పై 17 ఏళ్ల బాలిక తల్లి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తన కూతుర్ని భగీరథ్ లైంగిక వేధింపులకు గురి చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొనడంతో భగీరథ్‌పై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అతణ్ని విచారించేందుకు పోలీసులు నోటీసులు జారీ చేయగా.. అతడు మాత్రం మధ్యంతర బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టు నిర్ణయం తరువాతే పోలీసుల ముందుకు వస్తానంటూ మెయిల్స్ చేస్తున్నాడు. మరోవైపు బండి సంజయ్ ఈ వ్యవహారంలో బాధితులను బెదిరించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, ఇతర పార్టీలతోపాటు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపడుతున్నాయి. ఈ పరిణామాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ వ్యవహారాన్ని కులం ఆధారంగా.. కులసంఘం పెద్దల మధ్యవర్తిత్వంతోనో, లేక వివాహం ద్వారానో పరిష్కరించుకోవాలని వ్యాఖ్యానించారు. దీంతో పొన్నం చేసిన ఈ వ్యాఖ్యలపై మహిళా సంఘాలు తీవ్రంగా స్పందించాయి. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారా? అని నిలదీశాయి. కేసు నమోదయ్యాక.. ఘటనకు కులాన్ని ఆపాదిస్తారా? అని ప్రశ్నించాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా బండి సంజయ్ కుటుంబాన్ని కాపాడే ప్రయత్నం చేస్తోందంటూ ఆరోపణలు చేశాయి. ఇది కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చింది. దీంతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నష్టనివారణ చర్యలు చేపట్టారు.

**పొన్నం వ్యాఖ్యలపై దుమారం..**

బండి సంజయ్ కుమారుడి కేసుకు సంబంధించి.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యల్ని టీపీసీసీ చీఫ్ ఖండించారు. ఆ వ్యాఖ్యలు పొన్నం వ్యక్తిగతమని, పార్టీకి, ప్రభుత్వానికి ఆయన వ్యాఖ్యలతో సంబంధం లేదని ప్రకటించారు. కులం ఆధారంగా మధ్యవర్తిత్వం చేసుకోవడం వంటివాటికి పార్టీ వ్యతిరేకమని, ఏదైనా చట్ట ప్రకారమే జరగాలని అన్నారు. అయితే.. మహేశ్ గౌడ్ వ్యాఖ్యలను పొన్నం ప్రభాకర్ వర్గం ఖండించింది. మంత్రి పొన్నం నేరుగా స్పందించలేదు గానీ, ఆయన అనుచరులు మాత్రం.. మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను కొట్టి పారేస్తారా? అని మండిపడ్డారు. మరోవైపు.. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎంరేవంత్ రెడ్డి.. మంత్రి పొన్నంకు ఫోన్ చేసినట్టు తెలిసింది. ఇలాంటి వివాదాల విషయంలో జోక్యం చేసుకోవద్దని, చట్ట ప్రకారం.. పోలీసులు తగు చర్యలు తీసుకుంటారని.. అనవసర వివాదాలు వద్దని సున్నితంగా హెచ్చరించిన పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఘటనల అనంతరం.. మంత్రి పొన్నం మౌనంగా ఉండిపోయారు. కానీ, ఈ ఘటనతో పొన్నం, మహేశ్ గౌడ్ ల మధ్య అంతర్గతంగా ఉన్న విభేదాలు బయటపడ్డాయని అంటున్నారు.

# కాంగ్రెస్‌కు దగ్గరగా జగన్!

**కాంగ్రెస్ ను విభేదించి..**

కాంగ్రెస్ పార్టీతో విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. ఆ రెండు పార్టీల భావజాలం కూడా ఒక్కటే. సంప్రదాయ ఓటర్లు రెండు పార్టీలకు ఒకే మాదిరిగా ఉంటారు. అయితే రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వారసత్వంగా సీఎం పోస్టు కోసం కాంగ్రెస్ పార్టీతో విభేదాలు పెంచుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అలా సొంత పార్టీని ఏర్పాటు చేసి ఏపీలో కాంగ్రెస్ పార్టీని దారుణంగా దెబ్బతీశారు. దీంతో కాంగ్రెస్ నాయకత్వం సైతం జగన్మోహన్ రెడ్డి పై ఆగ్రహంగా ఉంటూ వచ్చింది. అయితే జగన్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉండే బిజెపితో పరోక్ష స్నేహం చేసి రాజకీయాలు చేస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు బీజేపీ పూర్తిగా తెలుగుదేశం పార్టీని నమ్ముతుండడంతో.. జగన్మోహన్ రెడ్డి యూటర్న్ తీసుకునేలా కనిపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో మూడు పార్టీలు కలిపి కూటమిగా మరోసారి ముందుకు వెళ్తాయి. కానీ తనతో కలిసి వచ్చేవారు ఏపీలో ఎవరూ లేకపోవడంతో జగన్మోహన్ రెడ్డి పునరాలోచనలో పడ్డారు. కాంగ్రెస్ పార్టీని స్నేహం చేసుకుంటే అదనపు బలం లభిస్తుంది అనేది జగన్మోహన్ రెడ్డి భావనగా తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడు రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ కి రోల్ ప్లే చేసింది. చివరి నిమిషంలో విజయ్ కు మద్దతు తెలిపి అక్కడ అధికారం చేపట్టేందుకు వీలుగా సంఖ్యాబలం అందించింది. అందుకే విజయ్ విన్నపం మేరకు రాహుల్ గాంధీ ఆయన ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. దీనికి సాక్షిలో ఎనలేని ప్రాధాన్యం దక్కింది. రాహుల్ పాల్గొనే ఎంతటి పెద్ద కార్యక్రమం అయినా సాక్షిలో ప్రాధాన్యం ఉండదు. అటువంటిది ఒక్కసారిగా రాహుల్ కు ప్రాధాన్యం ఇవ్వడం చూస్తుంటే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ మార్చుకున్నట్లు అర్థమవుతోంది.

**బిజెపిని టార్గెట్ చేసిన వైనం..**

మరోవైపు భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణలో వివిధ ప్రాజెక్టుల శ్రీకారం చుట్టేందుకు ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేశారు. ఏడు పొదుపు మంత్రాల గురించి ప్రజలకు పిలుపునిచ్చారు.. అయితే దీనిని తప్పుపడుతోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ నేత పేర్ని నాని అయితే ఓ రేంజ్ లో విరుచుకుపడ్డారు ప్రధాని నరేంద్ర మోడీ తీరుపై. ఎప్పుడు బిజెపి పట్ల వినయ విధేయతలతో ఉండే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్వరం మారిందని అర్థం అవుతోంది. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజనపై జగన్మోహన్ రెడ్డి ప్రధాని మోదీకి లేఖ రాశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. సేమ్ కాంగ్రెస్ స్టాండ్ తీసుకున్నారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం తహతహలాడుతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# లోకేష్‌పై గురి!

సర్వేలు చేసి నివేదికలు తెప్పించుకుంటున్నారా? పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. 2029 ఎన్నికల్లో మంగళగిరి నుంచి బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలని జగన్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎలాగైనా లోకేష్ ను ఓడించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.

**ఆ ఎన్నికల్లో గెలవాల్సిందే..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 2029 అసెంబ్లీ ఎన్నికలు జీవన్మరణ సమస్యలాంటివి. కచ్చితంగా ఆ పార్టీ గెలవాలి. లేకుంటే మనుగడ కష్టం. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డి సర్వశక్తులు ఒడ్డుతారు. ముఖ్యంగా కూటమి పార్టీల కీలక నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. అటువంటి చోట్ల బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తున్నారు. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నారు. వాటికి అనుగుణంగా అభ్యర్థులను రంగంలోకి దించేందుకు చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను క్రోడీకరించే పనిలో ఉన్నారట.

**బలమైన శక్తిగా లోకేష్..**

మంగళగిరిలో లోకేష్ బలమైన శక్తిగా మారిపోయారు. ఎందుకంటే ఆయన 2019 ఎన్నికల్లో మంత్రిగా ఉంటూ 5 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. కానీ 2024 ఎన్నికలకు వచ్చేసరికి 90 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గెలిచిన నాటి నుంచి మంగళగిరి నియోజకవర్గ ప్రజలతో మమేకమై పనిచేస్తూ వచ్చారు. ఒక బలమైన రాజకీయ శక్తిగా మారిపోయారు మంగళగిరిలో. అందుకే సామాన్య నేతలను రంగంలోకి దించితే నిలబడలేరు అనేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ఉన్న అంచనా. అందుకే ఇట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో లోకేష్ కు ఛాన్స్ ఇవ్వకూడదని జగన్ భావిస్తున్నారు. అందుకే బలమైన నేతను రంగంలోకి దించాలని చూస్తున్నారు.

**ఆళ్ల రామకృష్ణారెడ్డిని తప్పించి..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత మూడు ఎన్నికలు జరిగాయి. అందులో రెండుసార్లు మంగళగిరిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచింది. 2014, 2019 ఎన్నికల్లో ఇక్కడి నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి గెలిచారు. 2019 ఎన్నికల్లో మంత్రిగా ఉన్న లోకేష్ ను ఓడించి జెయింట్ కిల్లర్ గా నిలిచారు. కానీ 2024 ఎన్నికల్లో ఆళ్ల రామకృష్ణారెడ్డి అభ్యర్థిత్వాన్ని తప్పించారు. చేనేత వర్గానికి చెందిన ఓ మహిళ నేతకు అవకాశం కల్పించారు. ఎందుకంటే మంగళగిరి నియోజకవర్గంలో చేనేత కార్మికులు అధికం. కానీ ఆ ప్రయోగం కూడా విఫలమైంది. అయితే ఇప్పుడు లోకేష్ దూకుడుకు అడ్డుకట్ట వేయాలంటే బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలి. ఈ స్వర్గంలో జగన్మోహన్ రెడ్డి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. తన కుటుంబం నుంచి ఒకరిని రంగంలోకి దించితే ఎలా ఉంటుంది అనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే అదే జరిగితే ముందుగా అభ్యర్థిని ప్రకటించి.. క్రియాశీలకం చేయాలన్నది జగన్ భావనగా తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## అత్యుత్తమ మార్కులు సాధించిన బిసి విద్యార్థులు

### ప్రతిభా పురస్కారాలు అందచేసిన మంత్రులు

హైదరాబాద్: బంజారాహిల్స్ కొమురంభీం భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ గురుకులాలు సంక్షేమ హాస్టళ్లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరిలు వీటిని అందించారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు , బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ బి. వెంకటేశ్వర్లు, రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , ఎంజేపి సెక్రటరీ సైదులు, బీసీ కమిషన్ సభ్యులు,బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి మాట్లాడుతూ.. విద్య వినయాన్ని ఇస్తుంది, వినయం వ్యక్తిని గొప్పవాడిని చేస్తుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. విద్య ప్రపంచాన్ని మార్చడమే కాకుండా, బానిసత్వం నుంచి బయటకు తీసుకు వస్తుందని నెల్సన్ మండేలా, మహాత్మా జ్యోతిరావు పూలే లు చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణ రైజింగ్ లో ప్రతి విద్యార్థి భాగం కావాలి.విద్య ఎవరి సొత్తు కాదు, సరస్వతీ దేవికి రంగు, రూపు తేడా ఉండదు. విద్యపై మనం చూపే ఏకాగ్రతే మనల్ని ముందుకు నడిపిస్తుంది. గురుకులాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం కనుక 100శాతం ఉత్తీర్ణత సాధించాలి.

# నీట్-యూజీ 2026 రద్దు...
# మోడీ సర్కార్ ఫెయిల్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవస్థీకృతంగా పేపర్ లీక్‌లు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయని చెప్పారు. తీవ్ర ఒత్తిడిలో సంవత్సరాల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది పేరెంట్స్ నగలు అమ్మి తమపిల్లలనునీట్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయించారని... వారి ఆశలన్నీగల్లంతవడంబాధాకరమన్నారు. 2019 నుండి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయినా, ఒక్క కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలే ఈ లీక్‌లకు ప్రధాన కేంద్రాలుగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గుజరాత్ రాష్ట్రంలోనే 14 పేపర్లు లీక్ అయ్యాయన్నారు. 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని ప్రభుత్వ పరీక్షా వ్యవస్థలో వ్యవస్థీకృత లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డెకేడ్' శ్వేతపత్రం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర పరీక్షలలో 93 పేపర్ లీక్ ఘటనలుజరిగాయని ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. వీటివల్ల సుమారు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని చెప్పారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దయ్యాయని తెలిపారు. నీట్-యూజీ (24 లక్షల మంది అభ్యర్థులు), యుజిసి-నెట్ (9 లక్షలు), సిఎస్ఐఆర్-నెట్, నీట్-పిజిరద్దుఅయినట్టు గుర్తు చేశారు. 2024లో ఉత్తరప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష (16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు) కూడా కొన్ని రోజుల్లోనే ర్దదైందని, ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన లీక్‌లు జరిగాయన్నారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా వంటి ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ఈ కుంభకోణాల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (తప్పుడు మార్గాల నివారణ) చట్టం'ను ఆమోదించినప్పటికీ, పెద్ద కుంభకోణాలు వెలుగు చూసిన తర్వాత, 2024 జూన్ వరకు దాని నోటిఫికేషన్‌ను కేంద్రం ఆలస్యం చేసిందన్నారు. కాగా, తెలంగాణ ముఖ్యమంత్రిగా, విద్యార్థులకు, తల్లిదండ్రులకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక హామీ ఇచ్చారు. నీట్రద్దునేపథ్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దనిభరోసానిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీనిచ్చారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు బుట్టదాఖలు

కొనుగోళ్లతో రాష్ట్రంపై రూ.4 వేల కోట్ల అదనపు భారం పడుతోందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం మంత్రి తుమ్మలకు పామాయిల్ రైతులు ఆత్మీయ సత్కరం చేశారు. మంత్రిగా నలభై సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా తుమ్మలను సత్కరించారు. అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో మంత్రి తుమ్మల ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పది ఉమ్మడి జిల్లాల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పెరిగిన సాగు వ్యయాలకు ఎంఎస్‌పి సరిపోవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు. వరి ఎంఎస్‌పిని కేవలం 72శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచిందని దుయ్యబట్టారు. మొక్కజొన్న పైనా మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. 10శాతం పెంపుతో రైతులకు న్యాయం జరగదని తెలిపారు. మద్దతు ధరలు కనీసం 30 నుంచి 40 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి ప్రకటించడం కాదని.. కొనుగోలు చేయడమే ముఖ్యమని తెలిపారు. ప్రతి పంటలో 75శాతం దిగుబడిని కేంద్రం కొనాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్నలను ఖాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.పత్తి, వేరుశనగ, సోయాబీన్ ఓ-ఖలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం పెంచే సంకల్పం కేంద్రానికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగుకు దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చేతుల మీదుగా శ్రీకారం చుట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చానని ప్రస్తావించారు. అకాల వర్షాలతో ధాన్యం, మొక్కజొన్న రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఆ సమస్యలు చూసిన వారు పామాయిల్ సాగు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్రం సహకరించకున్నా మద్దతు ధరకు పంటలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతాంగం కోసం ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టామని తెలిపారు. ఆదివాసీ బిడ్డలకు ఉద్యోగాలు దక్కేలా చంద్రబాబు జీఓ నంబర్ -3 తీసుకువచ్చారని ప్రస్తావించారు. నలభై ఏళ్ల క్రితం రైతాంగం కష్టాలు ఈ తరం వారికి లేవని చెప్పుకొచ్చారు. మారిన కాలానుగుణంగా అన్నదాతలు ప్రకృతి వైపరీత్యాలు, కోతుల బెడద, చీడ పీడలు లేకుండా పామాయిల్ సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో పోటీ పడ్డా ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేటకే ఇచ్చారని ప్రస్తావించారు. హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట ఉందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కళాశాలకు తోడు ఉద్యాన కళాశాల అశ్వారావుపేట కు మణిహారమని ఉద్ఘాటించారు. చంద్రబాబు హెలికాప్టర్ నుంచి చూసి అశ్వారావుపేట పచ్చదనంపై ఆశ్చర్య పోయారని తెలిపారు. యుద్ధాలు జియో పాలిటిక్స్ వల్ల యూరియా సరఫరాలో కేంద్రం అనుకున్న స్థాయిలో సరఫరా చేయలేదని అన్నారు. ప్రతి ఏటా మన దేశంలో లక్ష కోట్ల రూపాయలు పామాయిల్ దిగుమతి అవుతోందని వివరించారు. పామాయిల్ ఇంపోర్ట్ ట్యాక్స్ పెంచితే మన రైతాంగానికి మద్దతు ధర పెరుగుతుందని మంత్రి తుమ్మల అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణకు పామాయిల్ సాగు వరంగా మారుతుందని చెప్పుకొచ్చారు. లక్షలాది రైతుల తలరాత మారేలా పామాయిల్ సాగు విస్తరణ చేసే అవకాశం భగవంతుడు తనకు ఇచ్చారని తెలిపారు. ఎన్ని పదవులు చేశామని కాదని.. ముందు తరాలకు మేలు చేసేలా తన రాజకీయ ప్రస్థానం ఉంటుందని ఉద్ఘాటించారు. మంత్రిగా నలభై ఏళ్ల ప్రస్థానంలో భద్రాద్రి శ్రీ రాముడు దయవల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని చెప్పుకొచ్చారు. తన చివరి శ్వాస వరకు ప్రజాసేవలో ఉంటానని స్పష్టం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో తనకు సహకరించిన ముఖ్యమంత్రులు, అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# కొడాలి నాని బ్యాక్!

## ఇకనుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్

## జగన్మోహన్ రెడ్డితో కీలక భేటీ



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొడాలి నాని యాక్టివ్ అవుతారా? ఇకనుంచి గుడివాడ నియోజకవర్గానికి అందుబాటులో ఉంటారా? కృష్ణా జిల్లా బాధ్యతలను తీసుకుంటారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. గత కొద్ది రోజులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు కొడాలి నాని. అనారోగ్య రీత్యా అని చెబుతున్న.. కూటమి ప్రభుత్వం కేసులకు భయపడి ఆయన ముందుకు రాలేదన్న ప్రచారం సాగింది. అయితే విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన జగన్మోహన్ రెడ్డిని కొడాలి నాని ప్రత్యేకంగా కలిసినట్లు చర్చ నడుస్తోంది. పార్టీలో యాక్టివ్ అవుతానని చెప్పినట్లు సమాచారం.

**వివాదాస్పద ముద్ర..**

కొడాలి నాని పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వివాదాస్పదమైన నేతగా గుర్తింపు సాధించారు. 2019 నుంచి 2024 మధ్య మంత్రిగా ఉన్న సమయంలో కొడాలి నాని చంద్రబాబుతో పాటు నారా లోకేష్ ను టార్గెట్ చేసుకున్నారు. వారిని నిత్యం వ్యక్తిగతంగా దూషించేవారు. మంత్రి పదవి పోయినా.. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం విరుచుకుపడేవారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత కనిపించకుండా మానేశారు. అనారోగ్యానికి కూడా గురయ్యారు. ముంబైలోని ఓ ఆసుపత్రిలో గుండెపోటు ఆపరేషన్ కూడా జరిగింది. అయితే అప్పుడప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్న ఆయన మునుపటిలా వ్యవహరించడం లేదు. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పిలిచి మాట్లాడినట్లు తెలుస్తోంది.

**టిడిపి ద్వారా ఎంట్రీ..**

తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కొడాలి నాని. 2004లో తొలిసారిగా గుడివాడ నుంచి పోటీ చేసి గెలిచారు టిడిపి ఎమ్మెల్యేగా. 2009లో రెండోసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కానీ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయడంతో అందులో చేరారు. 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు గుడివాడ నుంచి. 2019లో కొడాలి నాని నాలుగోసారి గెలిచేసరికి జగన్ తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2024 లో మాత్రం ఓడిపోయారు. అయితే దూకుడు కలిగిన నేత కావడంతో ఆయనపై కేసులు నమోదవుతాయని అంతా భావించారు. కానీ ఇంతలో ఆయన అనారోగ్యానికి గురికావడంతో అరెస్టు నుంచి తప్పించుకున్నట్లు కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పిలిచి యాక్టివ్ కావాలని కోరడంతో కొడాలి నాని.. పార్టీలో క్రియాశీలకం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆనందం చేకూర్చే విషయమే.

# కొంపల్లి గ్రామంలో సెన్సెస్ 2027 గృహ గణన కార్యక్రమం ప్రారంభం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న సెన్సస్ గృహ గణన కార్యక్రమంలో భాగంగా గురువారం అధికారికంగా ప్రారంభిస్తున్నట్లు సూపర్వైజర్ గేర నరసింహ తెలిపారు.ఆధునిక పరిజ్ఞానాని వినియోగిస్తూ మొబైల్ యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నామన్నారు.





# ముస్లిం యువతి వివాహానికి అండగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు పట్టణానికి చెందిన షాహిదా భర్తను కోల్పోయి అనారోగ్యంతో తన కూతురి వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ కలిసిన వెంటనే తన కుమార్తె వివాహానికి గాను కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.మునుగోడు పట్టణ నాయకులు చెక్కును పెళ్లి కూతురుకు అందజేశారు.

# గుడిబండలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ మే 14 క్రైమ్ మిర్రర్:** కోదాడ: గుడిబండ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి, కూలీల హాజరు, పనుల నాణ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, పనుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంలో ఎంతో కీలకంగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా గ్రామాభివృద్ధితో పాటు కూలీల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందన్నారు. పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో ఉపాధి హామీ పథకం ఇూూ, గ్రామ సెక్రటరీ, సిబ్బంది పాల్గొని పనుల వివరాలను సర్పంచ్‌కు తెలియజేశారు. అలాగే ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమయానికి పూర్తి చేసి ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మే 20న మెడికల్ దుకాణాలు బంద్

## ప్రజలు సహకరించగలరనీ మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ విజ్ఞప్తి




**ఆత్మకూరు(ఎం),మే14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మండల మరియు గ్రామ ప్రజలకు కస్టమర్ దేవుళ్లకు విన్నపం మే 20 బుధవారం రోజున(బూ×ూజణ) ఆల్ ఇండియా కెమిస్ట్రీ సమ్మె పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ బంద్ పిలుపు మేరకు మండలంలో గల 17 మెడికల్ షాపులు బంద్ కు పిలుపు నివ్వడం జరుగుతుంది.కావున కస్టమర్ దేవుళ్ళు సహృదయంతో అర్థం చేసుకొని మెడికల్ దుకాణాలు బందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వగలరని కోరుచున్నాము.దయచేసి మీకు కావలసిన షుగర్ బిపి మరియు అత్యవసర మందులు సమకూర్చుకోగలరని మనవి చేయుచున్నామని అన్నారు. మండలంలో గల డాక్టర్లు ఆర్ఎంపీలు వారికి కావలసిన మందులు మే 20 బుధవారం మెడికల్ షాపులు బంద్ కావున ముందుగా మందులు సమకూర్చుకోగలరు.ఆత్మకూరు(ఎం)మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.




## ఎడిటోరియల్



మంచో చెడో...ప్రధాని మోడీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా మారాల్సి ఉంది. దీనిపై పైనుంచి కింది వరకు చర్చించాలి. అదేంటంటే ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనగూడదు.. ఇంధనం తగ్గించుకుని వాహనాలను మూలన పెట్టాలి. లేదా తక్కువ మోతాదులో ఇంధనం వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే ముఖ్యం. దేశ అర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ముందుగా ఖర్చుల జాబితాను రూపొందించి తగ్గించాలి. ప్రధాని మొదలు, ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే మొదలు పెడితే మంచిది. ఇందులో ప్రధానంగా రాజకీయ నాయకలు నుంచి తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం పోతుంది. ముందుగా వారి జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేలకోట్లు జీతభత్యాలు, విమాన ఖర్చులు, కార్లు, కాన్వాయ్‌ల ఖర్చులు వెంటనే కోత విధించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50శాతం మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు అన్న మాట. ఇది మంచి సలహా గనక ఎవరు తగ్గించుకోవాలన్న చర్చ మొదలు పెట్టాలి. అందుకే రాజకీయంగా అవుతున్న దుబారాను ముందుగా తగ్గించాలి. ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. దేశ జిడిపి పెరుగుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు దక్కుతాయి. రాజకీయ నాయకులు జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్ల ఖర్చులు, అనవసరంగా విదేశీ టూర్లు, ఉచిత పథకాలు

## ఖర్చులు తగ్గింపు... మోడీ నుంచే మొదలవ్వాలి!

వంటివన్నింటిపైనా బ్యాన్ విధించాలి. ముందుగా ప్రధాని మోడీ టూర్లు తగ్గాలి. సిఎంల ప్రమాణాలకు సిఎంలను, కేంద్రమంత్రులను పిలవడం వల్ల ఎంత ఖర్చయ్యిందో లెక్కలు చెప్పాలి. అట్టహాసపు ప్రమాణ స్వీకారాల ఖర్చును దేశంపై రుద్దడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. చంద్రబాబు లాంటి వారు హెలికాప్టర్లు వేసుకుని పెన్షన్లు పంచడానికి వెళ్లడాన్ని నిషేధించాలి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజనాలను గుల్లచేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలి. ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయమైనా తీసుకున్నా ఫర్వాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే...అందుకు విదేశీ మారక నిల్వల మొత్తమే రుజువు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు కొలమానం లాంటివి. ఇవి తగ్గుతాయంటే మనం దిగుమతులను తగ్గించాలి. మన వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు అమ్ముకోవాలి. ఇక్కడ రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక దిగాలు పడుతున్నారు. అందువల్ల దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తువులను వాడుదాం. అప్పుడు కూడా భారీగా ఖర్చులు తగ్గుతాయి. మోడీ ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటే మంచిదే. అయితే ఇది రాజకీయ నాయకులకు మాత్రమే హెచ్చరిక కావాలి. వారే తమ ఇంటి నుంచి సంస్కరణలు ప్రారంభించాలి. ఇకపోతే ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయులు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700–900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024–25తో పోలిస్తే.. 2025–26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24శాతం పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది. ఇందులో ఉన్నత వర్గాల వారి కొనుగోళ్లే ఎక్కువని గుర్తించాలి. ఉన్నత వర్గాల వారు సైతం బంగారం కొనుగోళ్లు చేపట్టకుండా చూడాలి. బంగారం దిగుముతలపై ఆంక్షలు విధించాలి. దీంతో దేశీయంగా ఇళ్లల్లో మూలుగుతున్న బంగారన్ని బయటకు తీసి ఆదాయ వనరుగా మార్చాలి. ఇవన్నీ చేయగలుగుతామని చెప్పాలి. ఇకపోతే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టినప్పుడు, సామాన్యుడు తన కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారం అవుతుందని కలలుగన్నాడు. కానీ కలలు కల్లలు అయ్యాయి. వస్తూత్పత్తి పెరిగింది. దాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు అమాంతంగా అంతకు రెట్టింపు అయ్యాయి. విద్యవైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. అందుకే ప్రధాని మోడీ మాటలను సానుకూలంగా తీసుకుని నిజాన్ని మాట్లాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అచ్చే దిన్ అన్న మోడీ మంచి రోజులు నిజంగా సామాన్యుడి ముంగిట నిలిచాయా అన్నది కూడా చర్చించాలి. కానీ నినాదాల హోరులో నిజాలు సమాధి అయ్యాయి. ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే భారతదేశం వెలిగిపోతున్నట్లు కనిపిస్తున్నది. కానీ సామాన్యుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది.

**మానవ జీవితం ఒక అద్భుతమైన, నిగూఢమైన రహస్యాలతో నిండిన ప్రయాణం. ఈ అనంత కాలవాహినిలో ప్రతి మనిషి తన జీవితమనే రంగుల రంగస్థలంపై నిలబడి, ఏదో ఒక సందర్భంలో, తనను తాను నిలదీసే రెండు కీలక ప్రశ్నలు ఉంటాయి. అవే నేను ఎంతవరకు వెళ్ళాలి? అసలు ఇదంతా ఎందుకొరకు? ఈ రెండు చిన్న ప్రశ్నలలోనే మానవ అస్తిత్వపు సమస్త తాత్వికత, సామాజిక బాధ్యత దాగి ఉన్నాయి. ఒకటి మన శక్తి సామర్థ్యాల పరిమితిని గుర్తుచేస్తే, మరొకటి మన ఉనికి వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని వెతుకుతుంది.**

# వివేకంతో అడుగు వేద్దాం.. ఉద్దేశంతో జీవిద్దాం!

ఈ అంతర్మథనమే మనిషిని జంతువు నుంచి మహనీయుడిగా మారుస్తుంది. మన పూర్వీకుల చరిత్రను ఒక్కసారి తరచి చూస్తే, వారు కేవలం మనుగడ కోసం మాత్రమే పోరాడలేదు. సాహసమే ఊపిరిగా నదులు దాటారు, అభేద్యమైన కొండలు ఎక్కారు, అరణ్యాలు చీల్చుకుంటూ కొత్త బాటలు వేశారు. అయితే, వారు ఎక్కడ ఆగిపోవాలో కూడా తెలుసుకున్నారు. ఆ ఆగిపోవడం అన్నది వారి అసమర్థత కాదు, అది ఒక పరిపూర్ణమైన వివేకం. ఒక అజేయమైన సైనికుడు రణభూమిలో శత్రువుపై ఎంత దూరం దాడి చేయాలో, ఎప్పుడు వెనక్కి తగ్గాలో తెలిసినప్పుడే నిజమైన వీరుడవుతాడు. అలాగే, సంక్లిష్టమైన జీవిత చక్రంలో ఎంతవరకు అన్న ప్రశ్నకు సమాధానం దొరికినవాడే నిజంగా సార్థక జీవి అవుతాడు. నేటి ఆధునిక, వేగవంతమైన సమాజంలో మనం ప్రతి విషయాన్ని మరింత (More) అన్న కోణంలోనే చూస్తున్నాం. మరింత సంపద, మరింత కీర్తి, మరింత అధికారం ఈ అంతులేని పరుగు పందెంలో మనం ఎక్కడి నుండి బయలుదేరాం, ఎక్కడికి చేరుకోవాలి అన్న ప్రాథమిక స్పృహను కోల్పోతున్నాం. ఎంతవరకు అన్న ప్రశ్న మనకు ఒక నిలువుటద్దం లాంటిది. ఆ అద్దంలో చూసుకున్నప్పుడు మాత్రమే మన అసలు ముఖం, మన నిజమైన అవసరాలు కనిపిస్తాయి. అధికం ఎప్పుడూ ప్రమాదమే. అమృతం కూడా అతి అయితే విషమే అవుతుంది కదా! మహాత్మా గాంధీ ఒక అద్భుతమైన మాట చెప్పారు. ఈ భూమి మనందరి అవసరాలను తీర్చగలదు, కానీ ఏ ఒక్కరి దురాశను కాదు. ఈ చిన్న వాక్యంలో జీవిత సత్యమంతా ఇమిడి ఉంది. అవసరం అనేది ఒక స్పష్టమైన హద్దు, కానీ దురాశ అనేది అంతులేని అగాధం. తన హద్దును తాను గుర్తించినవాడు ఈ ప్రపంచంలోనే అత్యంత స్వేచ్ఛాపరుడు. కానీ, ఆ హద్దును విస్మరించినవాడు తన సొంత కోరికలకే బందీ అయి, జీవితాంతం అశాంతితో రగిలిపోతాడు. అదేవిధంగా, మనల్ని లోపలికి నడిపించే మరో ప్రశ్న ఎందుకొరకు?. ఒక విద్యార్థి అహర్నిశలు చదువుతాడు ఎందుకొరకు? అది కేవలం ఒక కాగితం ముక్క లాంటి డిగ్రీ కోసమా, లేక లోక జ్ఞానం కోసమా? ఒక వ్యాపారి కోట్లు గడిస్తాడుఎందుకొరకు? అది తన కుటుంబ విలాసాల కోసమా, లేక సమాజంలో ఒక మార్పు తీసుకురావడానికా? మన ఉద్దేశమే (×త్వత్‌అశీల) మన కర్మను నిర్ణయిస్తుంది. ఆ కర్మలే మన భవిష్యత్తును నిర్మిస్తాయి. శ్రీమద్భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ బోధించిన "కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన" అనే శ్లోకం ఇక్కడ ఎంతో ప్రసక్తమవుతుంది. ఫలితం మీద కాకుండా, చేసే పనిపై చిత్తశుద్ధితో దృష్టి పెట్టడమే ఎందుకొరకు అనే ప్రశ్నకు లభించే మహోన్నతమైన సమాధానం. అది ధర్మం కోసం, సత్యం కోసం, తోటి మానవత్వం కోసం చేసే నిష్కామ కర్మ కావాలి."అతి సర్వత్ర వర్జయేత్" అనేది మన పెద్దలు చెప్పిన ఆణిముత్యం. ఇది కేవలం నీతి బోధ కాదు, ప్రకృతి సహజ సిద్ధమైన సూత్రం. ఒక చెట్టు అతిగా పెరిగి, తన వేర్ల బలాన్ని మించి విస్తరిస్తే, చిన్న తుఫానుకే కుప్పకూలిపోతుంది. నది తన పరివాహక ప్రాంతాన్ని మించి పొంగి ప్రవహిస్తే, అది జనజీవనానికి వినాశనాన్ని తెస్తుంది. అలాగే, మనిషి తన పరిమితులను విస్మరించి ప్రతిదాన్నీ సొంతం చేసుకోవాలని చూస్తే, చివరికి ఆ అతివ్యాప్తే తన పతనానికి దారితీస్తుంది. ఆధునిక మనోవైజ్ఞానికులు దీనినే »Enough Pointµµ లేదా సంతృప్తి స్థాయి అని పిలుస్తారు. ఒక వ్యక్తికి తన ప్రాథమిక అవసరాలు, కనీస సౌకర్యాలు తీరిన తర్వాత లభించే అదనపు సంపద అతని



సంతోషాన్ని ఏమాత్రం పెంచదు సరికదా, ఒత్తిడిని పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. అయినా మనం పరుగు ఆపడం లేదు. ఎందుకు? ఎందుకంటే మనం మన ఆత్మతో సంభాషించడం మానేశాం. ఎంతవరకు అన్న ప్రశ్నను మన అంతరాత్మకు వేసుకోవడం విస్మరించాం. పోతన భాగవతంలో ప్రహ్లాదుడు, అంబరీషుడు వంటి భక్తాగ్రేసరులు రాజ్యభోగాలను కాదని, కేవలం భక్తినే ఎందుకు కోరుకున్నారంటే, వారికి తమ జీవిత లక్ష్యం పట్ల స్పష్టత ఉంది. వారు కాలం దాటి చిరంజీవులుగా మిగిలారు. జపనీస్ సంస్కృతిలో ఇకిగై (×ఎఅస్త్రుఘఅ) అనే ఒక అద్భుతమైన భావన ఉంది. దీని అర్థం జీవించడానికి ఒక కారణం. మీరు దేన్ని ప్రేమిస్తారు? మీరు దేనిలో నైపుణ్యం కలిగి ఉన్నారు? ప్రపంచానికి మీ నుండి ఏం కావాలి? మీకు దేని వల్ల ప్రతిఫలం లభిస్తుంది? ఈ నాలుగు అంశాలూ ఎక్కడైతే కలుస్తాయో, అదే మీ జీవిత పరమార్థం. మన భారతీయ సంస్కృతి దీనిని ఎప్పుడో "ఆత్మనో మోక్షార్థం జగద్ధితాయచ" అని నిర్వచించింది. అంటే తన ఆత్మ ముక్తి కోసం మరియు ప్రపంచ శ్రేయస్సు కోసం జీవించడం. శ్రీ రామకృష్ణ పరమహంస చెప్పినట్లు, దీపం తన నూనెను తాను ఖర్చు చేసుకుంటూ చీకటిని పారద్రోలుతుంది. దాని మనుగడ వెనుక ఉన్న ఏకైక ఉద్దేశం వెలుగునివ్వడమే. మనిషి జీవితం కూడా ఒక ప్రమిద వంటిదే. తన శక్తిని, జ్ఞానాన్ని ఇతరుల మేలు కోసం ఖర్చు చేసినప్పుడే ఆ జీవితం వెలుగులీనుతుంది. ఇతరుల కోసం బతికేవాడు మరణించాక కూడా అనేకమంది హృదయాలలో జీవిస్తాడు. ఒక నది తన రెండు ఒడ్డుల మధ్య ప్రవహిస్తున్నంత కాలమే అది జీవనది. ఆ హద్దులు దాటితే అది ప్రళయం. నేటి పోటీ ప్రపంచంలో మనం అన్నిటా హద్దులు దాటుతున్నాం. పిల్లలు ర్యాంకుల వేటలో, పెద్దలు ప్రమోషన్ల పరుగులో తమ ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను ఫణంగా పెడుతున్నారు. అధిక ఒత్తిడి, నిద్రలేమి, విచ్ఛిన్నమవుతున్న బంధాలు ఇవన్నీ ఎంతవరకు అన్న ప్రశ్నను మనం గాలికి వదిలేసినందుకు ప్రకృతి ఇస్తున్న సంకేతాలు. మన శరీరం, మన మనసు కూడా ఒక పరిమితిని కోరుకుంటున్నాయి. ఆ హద్దును గుర్తించిన రోజే నిజమైన శాంతి లభిస్తుంది.

గురజాడ అప్పారావు గారు అన్నట్లు, దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా ఇందులో ఎందుకొరకు అనే దానికి జవాబు ఉంది. మన ప్రతి అడుగు సమాజంలో మంచిని పెంచేదిగా ఉండాలి. ప్రేమ, కరుణ, త్యాగం అనేవి కేవలం పుస్తకాల్లోని పదాలు కావు, అవి మన ప్రయాణంలో దిక్సూచీలు కావాలి. ఈ క్షణం నుండి మీరు తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక ఈ రెండు ప్రశ్నలను నిలబెట్టండి. ఎంతవరకు? ఇది మీకు క్రమశిక్షణను, తృప్తిని, వివేకాన్ని నేర్పుతుంది. ఎందుకొరకు? ఇది మీకు సరైన మార్గాన్ని, గమ్యాన్ని, జీవితానికి ఒక అర్థాన్ని చూపిస్తుంది. మనం ఈ భూమిపైకి ఒక ఉన్నతమైన ఉద్దేశంతో వచ్చాం. ఆ ఉద్దేశాన్ని మర్చిపోయి కేవలం యాంత్రికంగా బతకడం కంటే పెద్ద విషాదం మరొకటి లేదు. ఎంతవరకు అనేది మిమ్మల్ని నిరర్థకమైన పరుగు నుండి కాపాడుతుంది. ఎందుకొరకు అనేది మిమ్మల్ని ఒక మహోన్నత శిఖరం వైపు నడిపిస్తుంది. తత్వవేత్త సుకరాత్ అన్నట్లు, పరీక్షించబడని జీవితం జీవించడానికి యోగ్యమైనది కాదు. మీ ప్రయాణం ఎంత దూరం సాగినా, అది మీకు, మీ కుటుంబానికి మరియు ఈ సమాజానికి మేలు చేసేదిగా ఉండాలని ఆశిద్దాం. పరిమితులు తెలిసి ప్రవర్తించడం వివేకం అయితే, ఉద్దేశం తెలిసి జీవించడం జ్ఞానం. ఈ రెండింటి కలయికే ఒక పరిపూర్ణ మానవుడి లక్షణం. మీ ప్రతి అడుగు ఒక అర్థవంతమైన గమ్యం వైపు సాగాలని, మీ జీవితం పదిమందికి వెలుగునిచ్చే దీపం కావాలని ఆకాంక్షిస్తూ ఈ నూతన ఆలోచనతో మీ ప్రయాణాన్ని సాగించండి!




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## బండి సాయి భగీరత్ వెంటనే అరెస్టు చేయాలని నిరసిస్తూ...

## ఆమనగల్లు పట్టణంలో భారీ క్యాండిల్ ర్యాలీ

### పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉప్పల వెంకటేష్







**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** బండి సాయి భగీరత్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆమనగల్ మున్సిపల్ పట్టణంలో గురువారం సాయంత్రం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో పట్టణ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కేంద్రమంత్రి బండి సంజయ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆడపిల్లకు అన్యాయం చేసి తప్పించుకొని తిరుగుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేసి చెట్టుపరంగా ఒకటిన్న చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైనర్ బాలికకు అన్యాయం చేయాలని చూస్తే నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేసి బండి భగీరత్నం అరెస్టు నుంచి తప్పించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రాష్ట్ర నాయకులు పాపి శెట్టి రాము, ప్రజా ప్రతినిధులు, ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, సర్పంచులు, భారీ సంఖ్యలో మహిళలు యువతులు పాల్గొన్నారు.

## వేసవి ఈత సరదా...తీరని విషాదం

మునుగోడు క్రైమ్ మిర్రర్ : వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు సరదాగా ఈతకు వెళ్ళిన ఆ కుటుంబంలో పెను విషాదం నెలకొన్న సంఘటన మునుగోడు మండలములో చోటుచేసుకుంది..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు మండల పరిధిలోని పులిపలుపుల గ్రామానికి చెందిన కాయితా అఖిల్ తండ్రి లక్ష్మయ్య వయస్సు 13 సంవత్సరాలు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన అతని స్నేహితులతో కలిసి పులిపలుపుల గ్రామ శివారులో గల చెరువులో ఈత నేర్చుకోవడానికి వెళ్ళారు..మధ్యాహ్నం 12 గంటల 18 నిమిషాల సమయంలో అఖిల్ ఈత నేర్చుకుంటూ ప్రమాదవశాత్తు చెరువులోని నీటిలో మునిగి చనిపోయాడు..మృతుడు అఖిల్ తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవి కుమార్ తెలిపారు..



# విద్యార్థిని విద్యార్థులకు ఘన సన్మానం



**సంస్థాన్ నారాయణపురం, మే 14 (క్రైమ్ మిర్రర్)::** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2025 -26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేసిన పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చదివి పాఠశాలలో 100% పదవ తరగతిలో పాస్ అవ్వడం సంతోషకరమైన విషయం అని అన్నారు. అలాగే 500 పైన మార్కులు వచ్చినటువంటి విద్యార్థులకు సన్మానించి ప్రోత్సహించడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. విద్యార్థులు ఇలాగే చదువులో రాణించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. పాఠశాలకు ఎలాంటి సమస్యలు ఉన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం మన ఊరు మనబడి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభించి గ్రామంలో విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డు సభ్యులు సింగం బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునుగంటి రాజు గౌడ్,బద్దుల మురళి యాదవ్, మారగొని శంకర్ గౌడ్, ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట పట్టణం సుభాష్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం


**ఆత్మకూరు(ఎం),మే14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం గురువారం రోజు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీకి రైతులు పండించిన పంటలకి మద్దతు ధర పెంచినందుకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య,మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుర్గయ్య ఈ కార్యక్రమాని ఉద్దేశించి వీరు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గత 12 సంవత్సరాలుగా రైతులని రాజుగా చేయడమే ప్రధాన లక్ష్యంగా భారతదేశంలో రైతులకి లాభసాటి వ్యవసాయం అందించడమే ప్రధాన కర్తవ్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వమని దేశంలో మనిషికి ఇన్సూరెన్స్ అనేది ఎంత అవసరమో రైతుకి పంటకి కూడా ఇన్సూరెన్స్ అంటే పసల్ బీమా యోజన అవసరమని చెప్పేసి దేశంలో రైతులకి మొట్టమొదటిసారిగా పసల్ బీమా యోజన తీసుకొచ్చి రైతులకు మేలు చేయడం జరిగింది. కానీ మన తెలంగాణ రాష్ట్రంలో గత కెసిఆర్ ప్రభుత్వం కానీ ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ దాన్ని అమలు కాకుండా రైతులని మోసం చేస్తున్నటువంటి పరిస్థితి దేశంలో నరేంద్ర మోడీ రైతులకు సబ్సిడీ పథకాలు ట్రాక్టర్లు కానీయండి వ్యవసాయానికి సంబంధించిన ప్రతి ఒక్క పరికరాలని సబ్సిడీలో ఇవ్వడం జరుగుతుంది. సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసుకోడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం 80% సబ్సిడీలో అందజేయడం జరుగుతుంది. ఇలా భారతదేశంలో రైతులు 2037 కల్లా పూర్తిస్థాయిలో వ్యవసాయం లాభసాటిగా రైతులని



లాభాల బాటలో నడిపియడమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డులు రైతులకి రైతుబంధు కార్యక్రమం ఇలా నిర్విఘ్నంగా కొనసాగిస్తూ రైతులకు చేదోడువాదోడుగా ఉంటూ లాభసాటి వ్యవసాయానికి పునాది వేస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రైతులందరూ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇదే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతూ కనీసం వరి ధాన్యాన్ని కూడా కొనలేని స్థితిలో గవర్నమెంట్ ఉన్నది అంటే చాలా సిగ్గుచేటు కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని తీసుకుంటున్న దాన్ని పూర్తిస్థాయిలో ధాన్యం కొని బియ్యంగా మలచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అవుతుంది. రైస్ మిల్లర్లతోటి కుమ్మక్కై రైతులని ఇబ్బందులకు గురిచేస్తూ కల్లాలలో మార్కెట్లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాలూ ఉన్నది అని ధాన్యం షార్ట్ఏజ్ వస్తుంది అని 41.600 నుండి 42.00 కిలోలు ఎక్కువ జోకుతూ రైతులని నిలువునా ముంచడం అనేది ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటుగా పరిగణించాలి. ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి రైతు వ్యతిరేక చర్యలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాబోయే రోజులలో రైతాంగం ముక్కుమ్మడిగా ఏకమై ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుడు కూడా ఖాయమని చెప్పేసి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య,బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్, కట్ట యాదయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు ,మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, మండల కార్యదర్శి బతక్క నరేష్, రేపాక లింగస్వామి, బిజెపి నాయకులు గోపగోని అశోక్, గౌడ్రేఖ నరసింహ, పండుగ అశోక్, సురివి శేఖర్, ఏనూతుల సురేష్, చేరుకు గణేష్, మెడబోయిన కృష్ణ, అక్కెనపల్లి రాము, గొరిగే సైదులు ,ఎర్ర బోయిన వెంకటేష్, మెడబోయిన ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


# తంగడపల్లి జెడ్పిహెచ్ఎస్ లో బడిబాట కార్యక్రమం




## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య...

## మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,మే14,క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన అధ్యాపకులచే నాణ్యమైన విద్య విద్యార్థులకు లభిస్తుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. గురువారం 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశాన్ని ప్రధానోపాధ్యాయురాలు భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని, మాట్లాడుతూ.. 2025-2026 బ్యాచ్ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యతమైన విద్య, మంచి విద్యాబోధన కలిగిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, ఉంటారన్నారన్నారు. పాఠశాలలోని మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల మెరుగుదల, నూతన అడ్మిషన్లు ప్రక్రియ, పాఠశాల అభివృద్ధి వంటి కార్యక్రమాల మీద తల్లిదండ్రులతో చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం వంటి ఎన్నో ఉచిత సేవలను అందిస్తున్నారని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు,మన బడి, మన భవిష్యత్తు, ప్రతి పిల్లవాడికి విద్య హక్కు ను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గడ్డం ఇందిరా రాజరత్నం, ఆలె శ్రీలత చిరంజీవి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఊదరి పద్మ, ఎం వి చారి, వెంకన్న, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, అంతటి వెంకటేశం, సరళ,నీరజ లింగయ్య, ప్రతిమ, మంగమ్మ, మహేశ్వరి, రమాదేవి,యాదయ్య, శ్వేత, పద్మావతి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో ని చెరువులు ప్రక్షాళన చేయాలని 'హైడ్రా'కు వినతి

**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి:** చెరువుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ లక్ష్మీ కాంత్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని బండచెరువు, సఫిల్‌గూడ చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరినట్టు తెలిపారు .అనంతరం లక్ష్మీకాంత రెడ్డి స్థానిక నాయకులతో కలిసి చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువుల్లోకి చేరుతున్న మురుగునీటిని ప్రత్యేక పైపుల ద్వారా మళ్లించి, గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తీయించడం ద్వారా భూగర్భ జలాలు కలుషితం కాకుండా చూడాలని, కేవలం వర్షపు నీరు మాత్రమే నిలిచేలా చెరువులను తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బికె. శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ మరియు మైనార్టీ విభాగాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని చెరువుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మోగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,మే 14, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదింటి సొంత కళ నెరవేరింది మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డులో రాపర్తి మంజుల సైదులు గౌడ్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ కౌన్సిలర్ రమ్యతో కలిసి గురువారం వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంతింటి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేసి వారి కలలను నెరవేరుస్తుందన్నారు. దశల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం రాపర్తి సైదులు గౌడ్ - మంజుల దంపతులు చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ రమ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కొనం వినోద, నాయకులు దీప రాజు పదో వార్డ్ అధ్యక్షులు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు కానుగు మధు, రాపర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ సర్వీస్ రోడ్లో షాక్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

**పలు దుకాణాలు దగ్ధం, ఆస్తి నష్టం, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.**





**ఎల్బీనగర్ మే 14 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ రైస్ హాస్పిటల్ ఎదురుగా సర్వీస్ రోడ్లో గురువారం సాయంత్రం జయశ్రీ ఎలక్ట్రానిక్స్, లక్ష్మీ నరసింహ కార్ డెకార్స్ మరియు ఫర్నిచర్ షాప్ లలో షాక్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించింది. పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో ఉండడంతో హయత్ నగర్ పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది సమయానికి వచ్చి ఎక్కువ నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి ఇలాంటి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్త పడ్డారు.



# ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలి పేద ప్రజలకి అండ ఎర్రజెండానే

**సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపు.**

**రఘునాధపాలెం మండలంలో సీపీఐలో పలువురు చేరిక.**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలనీ పేద ప్రజలకి అండ ఎర్రజెండానే అన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ)లోకి రఘునాధపాలెం మండలం కేసీఆర్ నగర్ కి చెందిన నాదెండ్ల పుల్లయ్య కుంచ నాగరాజు చిమ్మపూడి గ్రామానికి చెందిన గుండ్ల అశోక్ లు స్థానిక గిరి ప్రసాద్ భవన్ జిల్లా కార్యాలయంలో సీపీఐలో చేరడం జరిగింది. వీరికి సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు జిల్లా సమితి సభ్యులు చింతల రమేష్ లు పార్టీ కండవ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఇచ్చిన హామీలను అమలు చేయాలని పార్టీ శ్రేణులు పోరాటాలని ఉధృతం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాదెండ్ల పుల్లయ్య మాట్లాడుతూ రాజకీయాల్లో ఎన్ని ఒత్తిడులు, ఒడిదుడుకులు, కష్టాలు వచ్చిన జీవితాంతం ఒక కమ్యూనిస్టుగా బ్రతకాలని కమ్యూనిస్ట్ పార్టీలలోనే పనిచేయాలని నిర్ణయించుకున్నామని ఆయన తెలిపారు. రఘుంధపాలెం మండలంలో మహానుభావుడు రజబ్ అలీ గారి స్పూర్తితో సీపీఐ పార్టీని ఒక బలమైన పార్టీగా నిలబెట్టడం కోసం వ్యవసాయ కార్మికుల,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ పార్టీ జిల్లా నాయకులు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ మే 14 క్రైమ్ మిర్రర్ :** కోదాడ: మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో నిర్వహించిన "బడి బాట" కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. గ్రామంలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల్లో విద్యపై అవగాహన పెంపొందించేందుకు నాయకులు, ఉపాధ్యాయులు కలిసి ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ముఖ్యంగా పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అలాగే గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ , సీఎం శ్రీను , డి ఆర్ పి నరేష్, ఈసీ నాగేశ్వరరావు వంశీ , ఇస్సాకు , ప్రవీణ్ , బాబు , పున్నయ్య పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. హైస్కూల్ ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో పాల్గొని విద్య ప్రాముఖ్యతను వివరించారు.గ్రామంలో విద్యాభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ముందుంటుంది

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**

గండిపేట(క్రైం మిర్రర్): ప్రజల నీటి కష్టాలపై చెపడుతున్న వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంలో స్థానికులను భాగస్వాములను చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. నార్సింగిలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 16వ తేదీన నార్సింగిలో చేపట్టనున్న వాక్ ఫర్ వాటర్ కార్యక్రమంపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఏ సమస్య ఉన్న తాము ముందుటామన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్


**అంకిరెడ్డి గూడెం మల్లికార్జున రైస్ మిల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ...**

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ...**

**ధాన్యం కాంట వేసిన వెంటనే మిల్లులకు తరలించాలి...**

**ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదు....**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**





**చౌటుప్పల్,మే 14, క్రైమ్ మిర్రర్ :** రైస్ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన లారీలు వెంట వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం చౌటుప్పల్ మండలం, అంకిరెడ్డి గూడెం గ్రామ పరిధిలోని మల్లికార్జున రైస్ మిల్లును, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రైస్ మిల్లులో దాన్యం లోడు లారీలు ఎన్ని ఉన్నాయని ఆరా తీశారు. లోడ్ తో వచ్చిన లారీలను ఎప్పటికపుడు అన్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు ధాన్యం లోడుతో ఎన్ని లారీలు మిల్లుకు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఒక్కో లారీ అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగి తెలుసుకొని వచ్చిన వెంటనే హమాలీలతో అన్లోడ్ చేయించాలన్నారు. ధాన్యం అన్లోడ్ చేయడం కోసం మిల్లులో హమాలీలు సరిపడా ఉన్నారా లేదా అని ఆరా తీసి సరిపడ హమాలీలు లేకపోతే ఎక్కువ మందిని పెట్టుకొని ధాన్యం దిగుమతి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితి లోనూ మిల్లుల వద్ద ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలు ఆగడానికి వీలు లేదన్నారు. ఏ రోజు వచ్చిన లారీ ఆరోజే అన్లోడ్ చేసి పంపించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే లారీలను తిరిగి పంపించాలన్నారు.

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఆకస్మిక తనిఖీ...**

చౌటుప్పల్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలను గురువారం జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, ఆర్డిఓ శేఖర్ రెడ్డి లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మార్కెట్ యార్డ్ లో ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకొని ప్రతిరోజు తేమశాతం చెక్ చేస్తున్నారా,తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యం కాంటా వేయాలని తెలిపారు. కాంటా వేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. యార్డుకు రోజు ఎన్ని లారీలు వస్తున్నాయి అవి సరిపోతున్నాయా లేదా అదనంగా అవసరం అవుతాయని అడిగారు. తూకం వేసిన ధాన్యం లారీ లేక నిల్వ ఉంచడానికి అవకాశం లేకుండా సరిపడా లారీలు పంపిస్తామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీల్లేదు కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే లారీలో లోడ్ చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్లు,సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: కల్వకుర్తి సీఐ నాగార్జున



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కల్వకుర్తి సీఐ నాగార్జున సూచించారు. రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, హిందూ సంఘాల నాయకులు, మరియు గోరక్షకులతో ఈ రోజు కల్వకుర్తి నియోజకవర్గ పోలీస్ స్టేషన్ లో సీఐ నాగార్జున ప్రత్యేక శాంతి కమిటీ సమావేశంనిర్వహించారు. ఈసందర్బంగా ఆయన ఇరు వర్గాల ప్రతినిధులతో మాట్లాడుతూ, పండుగ వేళ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని, పండుగ నిర్వహణకు సంబంధించి పలు కీలక సూచనలు జారీ చేశారు.పశువుల రవాణా కు సంబంధించి ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించి, చట్టప్రకారం నిషేధించబడినగోవులను, దూడలను రవాణా చేయడం లేదా వధించడం చేయరాదని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో కాకుండా, కేవలం అనుమతించబడిన ప్రదేశాల లోనే సంప్రదాయ ప్రక్రియలు పూర్తిచేయాలన్నారు. వ్యర్థాలను వీధుల్లో పడేయకుండా, తగిన జాగ్రత్తలతో తక్షణమే తొలగించి పారిశుధ్యాన్ని కాపాడాలన్నారు. సమాజంలో ఉద్రిక్తతలు పెంచేలా సోషల్ మీడియాలోఎలాంటి పోస్టులు, వీడియోలు షేర్ చేయకూడదని, ఎలాంటి వివాదాలు ఎదురైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా, వెంటనేపోలీసులకుసమాచారం అందించాలని అన్నారు. పరస్పర గౌరవంతో, సోదర భావంతో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని హిందూ ముస్లిం సోదరులను సీఐ నాగార్జున కోరారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి రెండవ ఎస్ ఐ రాజశేఖర్ ఊరుకొండ ఎస్ఐ కృష్ణదేవరా ముస్లిం మతపితలు హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌పై యువజన కాంగ్రెస్ ఆందోళన

**మిర్యాలగూడలో మోదీ దిష్టిబొమ్మ దహనం**



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 14:** నీట్-2026 పరీక్షా పత్రం లీక్ ఘటనపై నిరసనగా మిర్యాలగూడలో యువజన కాంగ్రెస్ నాయకులు గురువారం ఆందోళన చేపట్టారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలు, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచనల మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.నీట్ పరీక్ష రద్దుతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పలు జాతీయ స్థాయి పరీక్షల పత్రాలు లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మణి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ సికిందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నకిరెంకంటి భాస్కర్, ప్రధాన కార్యదర్శులు కోదాటి అనిల్, నాగు నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శులు జాస్తి అమర్, గడగోజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథను అరెస్టు చేయాలి

**విచారణ పేరుతో జాప్యం చేస్తున్నప్రభుత్వం**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు**



**గండిపేట(క్రైం మిర్రర్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ మైనర్ బాలికపై అత్యాచార చేసిన ఆరోపణలపై ఫోక్సో కేస్ ఎదురుకుంటున్న భగీరథను తక్షణమే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం శంషాబాద్ పట్టణంలో ఆయన మాట్లాడారు తండ్రి హోంమంత్రి కావడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని భగీరథ చేసే నేరాలు అన్ని ఇన్ని కావు అని గతంలో ఎన్నో దుర్ఘటనలో బండి భగీరథ నేరస్తుడని ఆనాటి నుండి భగీరథ ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేదని ఆయన తెలిపారు. మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసగించే అత్యాచార ప్రయత్నం చేయడం దుర్మార్గమని ఇలాంటి నిందితులను సమాజం క్షమించకూడదని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు . కొడుకు చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి తండ్రి బండి సంజయ్ తాను కేంద్ర మంత్రిని అని మరిచిపోయి వివిధ సభలలో ప్రశ్నించిన వాళ్లను బెదిరించే పద్ధతిలో మాట్లాడటం హేయమైన చర్య అని ఆయన అన్నారు. తండ్రిగా ఫెయిల్ అయిన బండి సంజయ్ కనీసం మంత్రిగా నైనా చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించి తన కొడుకు తప్పును అర్థం చేసుకొని పోలీసులకు పట్టించే బాధ్యత నుండి వైదొలిగి కొడుకును కాపాడడానికి తన మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ కేసును కప్పిపుచ్చుకోవడానికి జైశ్రీరామ్ జై హనుమంతు అని నినాదాలు చేస్తూ యువతను ఈ కేసు పై ఆలోచన చేయకుండా చేయడానికి బండి సంజయ్ ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి తప్పించి పార్టీ పరువు కాపాడుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు ఆర్ .యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# పీజేటీఏయూలో భారత్--ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్ ప్రారంభం

## 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం దిశగా అడుగులు: ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్), చార్లెస్ స్టర్ట్ విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బెంగళూరు సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్, సీఓఈ-- ఎఫ్‌పీఓ బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో "ఇండియా--ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్" కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయ సాంకేతికతలు, ఖచ్చిత వ్యవసాయ విధానాలు, స్థిరమైన సాగు పద్ధతులు, నవకల్పనల రంగాల్లో భారత్--ఆస్ట్రేలియా దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ వేదిక ద్వారా రెండు దేశాల విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, నూతన సంస్థలు, పరిశ్రమలు మరియు ఇతర భాగస్వామ్య సంస్థల మధ్య సంయుక్త పరిశోధనలు, ప్రయోగాత్మక ప్రాజెక్టులు, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.సదస్సులో భారత్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నూతన సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు హాజరైయ్యారు.భారత్‌లో ఆస్ట్రేలియా హై కమిషనర్ ఫిలిప్ గ్రీన్ మాట్లాడుతూ రైతులు వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు భారత్--ఆస్ట్రేలియా భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ విద్యాసంస్థలు, పరిశ్రమలు, సాంకేతిక నిపుణులు, రైతుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం దిశగా దేశం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ప్రతినిధి డాక్టర్ విశాల్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వాస్తవ సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ శాస్త్రీయ భాగస్వామ్యాలు అవసరమన్నారు. చార్లెస్ స్టర్ట్ విశ్వవిద్యాలయం ప్రో వైస్ చాన్స్‌లర్ మైకేల్ ఫ్రెండ్ మాట్లాడుతూ పరిశోధన, ఆవిష్కరణల ద్వారా స్థిరమైన మరియు వాతావరణ అనుకూల వ్యవసాయ అభివృద్ధికి ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలు అవసరమని పేర్కొన్నారు.రిచ్ సీఈఓ రష్మీ పింపాలే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ఉపయోగపడే స్థిరమైన పరిష్కారాల అభివృద్ధికి పరిశోధనా సంస్థలు, నూతన సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాల మధ్య బలమైన అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు.ఈ భారత్--ఆస్ట్రేలియా స్మార్ట్ ఫార్మ్ నెట్‌వర్క్ ద్వారా స్మార్ట్ వ్యవసాయ సాంకేతికతలు, వాతావరణ అనుకూల వ్యవసాయ విధానాలు, సంయుక్త ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం లభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సి.హెచ్ విద్యాసాగర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, హిల్లరీ మాక్గీ, ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ బెంగళూరు, అనంత రామన్, బెంగళూరు సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్ సీఈఓ, దీప్తి సునీల్, రామలక్ష్మి, తెలంగాణ ఉద్యాన శాఖ సంయుక్త సంచాలకులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

**నామినేటెడ్ పాలక మండళ్లను నియమించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం**

**సహకార సంఘాల్లో నామినేటెడ్ విధానంపై రైతు నేతల ఆగ్రహం**

**రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలన్నిటికి వెంటనే ఎన్నికలను నిర్వహించాలి**


**రైతు సంఘం డిమాండ్**




**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్(గరిడేపల్లి):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా తమ పార్టీ కార్యకర్తలను పాలకవర్గ సభ్యులుగా నామినేటెడ్ చేయటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నామినేటెడ్ పాలకవర్గాలను ప్రభుత్వం నియమించడానికి వ్యతిరేకంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గరిడేపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ స్రవంతి కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పడిన నాటి నుండి కూడా ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలను నిర్వహించి, ఎన్నికైన పాలక మండలి సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని,దానికి విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలను పాలకవర్గ సభ్యులుగా నామినేట్ చేయడం ఏమాత్రం భావ్యం కాదని,ఇది రాజ్యాంగ విరుద్ధమని,కోర్టులలో కూడా చెల్లదని,కావున రాష్ట్రంలో అధికారం లో వున్న ప్రభుత్వం వెంటనే నామినేటెడ్ చేసిన పాలక మండళ్లలను వెంటనే రద్దు చేసి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్ రెడ్డి, మండల రైతు సంఘం నాయకులు పోకల ఆంజనేయులు, అంబటి వెంకటరెడ్డి , షేక్ నబి సాబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎడవల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,ఏఐవైఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

## మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి



**చౌటుప్పల్,మే14, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మదుసూధనాచారి ముఖ్యఅతిథిగా హాజరుకాగా వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ స్పీకర్ మధుసూదనా చారి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీరబ్రహ్మేంద్రస్వామి మానవాళికి ఆధ్యాత్మిక జ్ఞాన బోధన చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. అందరూ సోదర భావంతో జీవించాలని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు సంతోషం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# బొడ్డు శంకర్‌కు గౌరవ డాక్టరేట్ పురస్కారం..

**తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవలకు గుర్తింపుగా అరుదైన గౌరవం.**

**క్రైమ్ మిర్రర్ (ప్రతినిధి రంగారెడ్డి):** మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ సామాజిక వేత్త బొడ్డు శంకర్‌కు యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్స్ (ఖూఖ) డాక్టరేట్ పురస్కారాన్ని ప్రకటించారు. వికలాంగుల సంక్షేమం కోసం అందిస్తున్న సేవలు, తెలంగాణ ఉద్యమంలో పోషించిన కీలక పాత్ర, ప్రజా సేవా రంగంలో చూపుతున్న నాయకత్వం, అంకితభావాన్ని గుర్తిస్తూ "డాక్టర్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్" విభాగంలో ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని ప్రదానం చేస్తున్నట్లు బొడ్డు శంకర్ తెలిపారు.తన వైకల్యాన్ని అధిగమించి సమాజ సేవలో ముందుండి సేవలందిస్తున్న బొడ్డు శంకర్ కృషిని విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 17న చెన్నైలోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించనున్న యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌తో పాటు తమిళనాడు ప్రభుత్వ మంత్రుల చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకోనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సామాజికవేత్తలు, తెలంగాణ ఉద్యమ నాయకులు, ప్రజాప్రతినిధులు బొడ్డు శంకర్‌కు అభినందనలు తెలియజేశారు.



# పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి

**ఆత్మకూరు(ఎం),మే14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం నామినేటెడ్ పదవులలో భాగంగా మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ పదవి గురించి పార్టీలో చర్చించకుండా పార్టీ మండల నాయకులతో సంబంధం లేకుండా ప్రెస్ నోట్లతో పలు వాట్సాప్ గ్రూప్లలో తన ఇష్ట రీతిలో పార్టీని అభాసుపాలు చేస్తు పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నా కాంగ్రెస్ నాయకులు అని చెప్పుకునే తొర్ర విష్ణు హైదరాబాద్లో ఓటు హక్కు కల్గి ఉండి గ్రామ సర్పంచ్ అభ్యర్థికి, వార్డు సభ్యుని అభ్యర్థికి,ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి ఓటు వేయలేని వ్యక్తి గతంలో కూడా పలు మార్లు పార్టీకి వ్యతిరేకంగా పని చేసినప్పటికి వారి మీద గౌరవంతో తెలిసో తెలియక చేశాడని క్షమించడం జరిగింది. మళ్ళీ ఇప్పుడు అదే విధంగా ప్రవర్తించడం సరైంది కాదని తొర్ర విష్ణుని పార్టీ అదిష్టానం నిర్ణయం మేరకు క్రమశిక్షణ చర్యల కింద పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్,ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యల నిర్ణయం మేరకు పార్టీకి పని చేసిన నాయకులకు సమయన్ని బట్టి కార్యకర్తలకు సముచిత గౌరవం దక్కుతుంది అని తొందరపడకుండా పార్టీని ఇబ్బందికి గురి చేయవద్దని అన్నారు.ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమావేశంలో హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మాజీ ప్యాక్స్ చైర్మన్ దిగోజు నర్సింహా చారి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జెన్నాయికోడే నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు భావన ఋషి, మాజీ వార్డు సభ్యులు కోరే మల్లేశం, పట్టణ కాంగ్రెస్ నాయకులు లోడి మధు, జిల్లా ఎన్ఎస్యూఐ నాయకులు పల్సం మహేష్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు యాస మురళిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నా లేకున్నా ప్రతి కార్యకర్తకి అండగా నిలిచే గొప్ప మనసున్న మారాజు మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా

**విలేకరుల సమావేశంలో మాట్లాడిన కాంగ్రెసు పార్టీ జిల్లా నాయకులు తొర్ర విష్ణు**



**ఆత్మకూరు(ఎం),మే14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేత, అధికారంలో వున్న,అధికారంలో లేకున్నా ప్రతి కార్యకర్తకి అండగా నిలిచే గొప్ప మనసున్న మారాజు,రెండు సార్లు పల్లెర్ల గ్రామ సర్పంచ్గా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా,మండల జడ్పీటీసీ సభ్యులుగా పనిచేసిన గొప్ప నేత తన మన అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పిలిచే వ్యక్తిత్వం ఆపద అంటే చాలు నేను ఉన్నాననీ భరోసా కల్పించే నాయకుడు రాజకీయం అనే పదాన్ని ప్రజా సేవగా మార్చిన నేత ఎన్నికల అప్పుడే రాజకీయాలు అభివృద్ధిలో మాత్రం అందరం సమానమే అని ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటూ ఆత్మకూరు(ఎం) మండలాన్ని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకరావాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకుడు మండల పరిధిలో పరిచయం అక్కరలేని పేరు కోడిత్యాల నరేందర్ గుప్తా అని వారికి పిఏసిఎస్ చైర్మన్ పదవిని ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని,ఉత్తమ్ కుమార్ రెడ్డిని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని విజ్ఞప్తి చేశారు.రాబోయే జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమర్ధవంతమైన నాయకులకు నామినేటెడ్ పదవులు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యత వారి భుజాల మీద వేసుకొని అభ్యర్థులను గెలిపిస్తారని అన్నారు.పిఏసిఎస్ చైర్మన్ పదవికి అన్ని రకాలుగా అర్హత కలిగిన వ్యక్తి కోడిత్యాల నరేందర్ గుప్తా అని వారికి ఆ పదవి ఇస్తే వారికి మండల స్థాయిలో సముచిత స్థానం కల్పించినట్లు అవుతుందని అన్నారు.మిగతా నామినేటెడ్ పిఏసిఎస్ డైరెక్టర్ల పదవులకు కూడా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారికి ఇవ్వాలని కోరారు .

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో కీలక సమీక్ష**

**అధికారుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం**

**జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల అధికారులకు ఆదేశం**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించి, మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కీలక సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి , వాటర్ వర్క్స్, మరియు విద్యుత్ శాఖలకు సంబంధించిన పలు పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అన్ని శాఖల అధికారులు ఒకరికొకరు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. విద్యుత్ లైన్ల నిర్వహణ మరియు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ అధికారులు మరియు ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి ఎమ్మెల్యే అధికారులకు పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, ఎస్ సి నరేందర్ గౌడ్, విద్యుత్ వాటర్ వర్క్స్ జిహెచ్ఎంసి అధికారులు సిబ్బంది. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ రామ్ దాస్ ముదిరాజ్, బండ్లగూడ జాగిర్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, నాయకులు గోకరి సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సంగారెడ్డి, అస్లంబిన్ అబ్దుల్లా ఖాజా, మాలకీరత్నం, రజాక్, సుమన్ గౌడ్, సాదిక్, నరసింహ గౌడ్, ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు......



## అత్తాపూర్ జిల్లా పాఠశాలలో ఘనంగా బడిబాట కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులోనే -- ప్రధానోపాధ్యాయులు శ్రీలత**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ జిల్లా పాఠశాలలో "బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చేరికలు పెంపొందించడం, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్యపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పేరెంట్-టీచర్ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి పలు సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. పాఠశాలలో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బృందం విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తోందని, ప్రతి విద్యార్థి విద్యలో రాణించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను చేర్పించాలని, అలాగే పరిసర ప్రాంతాల్లో చదువుకు దూరంగా ఉన్న పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం ఉపాధ్యా యులు, విద్యార్థులు కలిసి పాఠశాల పరిసర ప్రాంతాల్లో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సదుపా యాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రచారానికి తల్లిదండ్రులు, స్థానికులు మంచి స్పందన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాధ్యాయులు రజియా బేగం, సాయి ప్రసాద్ రావు, రంగారెడ్డి, సుజాత, రోజారాణి, జ్యోతి, హేమలత, పద్మావతి, సురేష్, కమలమ్మ, అనిత, కృష్ణవేణి, కవిత, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ముద్దు - ప్రైవేట్ వద్దు: పోషకాహార పంపిణీపై అవగాహన

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం వంజరివాడ-1 అంగన్వాడీ కేంద్రంలో వేసవి పీపీ (గ్రాతీవ-గ్రాతీఉమ్ఖితీఎ) సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మరియు చిన్నారులకు పోషకాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీవో (జణూూ) జయప్రద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు కీలక సూచనలు చేశారు.?ఆరోగ్య పరీక్షలు: 6 నెలల నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఎత్తు, బరువులు తీసి వారి ఎదుగుదలను నమోదు చేశారు. సరుకుల పంపిణీ: 25 రోజులకు సరిపడా రేషన్ కింద బియ్యం, పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతం, బాలామృతం ప్లస్ మరియు మురుకులను గృహాలకు అందజేశారు.?తల్లులకు అవగాహన: వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సీడీపీవో జయప్రద గారు మాట్లాడుతూ, ఎండల దృష్ట్యా తల్లులు, పిల్లలు నీరు ఎక్కువగా తాగాలని, కొబ్బరి నీళ్లు మరియు ఇతర పానీయాలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజూ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకుంటూ తగినంత విశ్రాంతి తీసుకోవాలని కోరారు. అలాగే, 3 నుండి 6 ఏళ్ల లోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జయప్రదతో పాటు సూపర్వైజర్ మమత, అంగన్వాడి టీచర్ వాసం జ్యోతి, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో వాక్ ఫర్ వాటర్ పాదయాత్ర విజయవంతానికి సన్నాహక సమావేశం



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాం విజయవంతంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టనున్న వాక్ ఫర్ వాటర్ పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అనేక కాలనీల్లో తాగునీరు సమస్య తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఆయా కాలనీ అసోసియేషన్లతో సమన్వయం పెంచి నీటి సమస్యపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని నిర్ణయించారు. నీటి ఎద్దడి సమస్య కేవలం తాత్కాలిక చర్యలతో కాకుండా దీర్ఘకాలిక, శాశ్వత పరిష్కారంతో మాత్రమే నివారించవచ్చని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ప్రజలకు నీటి సమస్య తెలియజేస్తూ, వారి మద్దతు కూడగట్టేందుకు వాక్ ఫర్ వాటర్ పాదయాత్రను ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రజలందరూ ప్రత్యక్షంగా పాల్గొనే విధంగా పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. పాదయాత్రలో పాల్గొనే కార్యకర్తలు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కార్యక్రమ నిర్వహణలో క్రమశిక్షణ పాటించేలా వివిధ విభాగాలకు బాధ్యతలు కేటాయించాలని నిర్ణయించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు తమ తమ పరిధిలో పూర్తి బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంకల్పించారు. కిస్మత్పూర్ డివిజన్ నుంచి బండ్లగూడ డివిజన్ మీదుగా హైదర్శకోట్ డివిజన్ పరమేష్ కేఫ్ చౌరస్తా వరకు నిర్వహించనున్న వాక్ ఫర్ వాటర్ పాదయాత్ర రాజేంద్రనగర్ సర్కిల్ ప్రజల నీటి హక్కుల సాధనకు ఒక కీలక అడుగుగా నిలవాలని, ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేసి కార్యక్రమాన్ని ఘనవిజయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బండ్లగూడ జాగిర్ బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు, కార్యనిర్వాహణ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రాముడు యాదవ్, గంగని రవికుమార్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## శంషాబాద్‌లో మహిళ అదృశ్యం: కేసు నమోదు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కుటుంబ విషయమై భర్తతో గొడవపడి ఓ మహిళ అదృశ్యమైన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామానికి చెందిన పానుగంటి లక్ష్మమ్మ (50), సిద్దయ్య దంపతులు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత 10 రోజుల క్రితం సిద్దయ్య వదిన మరణించగా, కర్మకాండల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి షాద్‌నగర్ సమీపంలోని రామేశ్వరం ఆలయానికి వెళ్లారు. అక్కడ భార్యాభర్తల మధ్య సంసార విషయమై గొడవ జరిగింది. బుధవారం (మే 13న) ఉదయం వీరంతా తిరిగి ఇంటికి చేరుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో భర్త నిద్రిస్తుండగా, మనస్తాపానికి గురైన లక్ష్మమ్మ ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. తన వెంట ఫోన్ కూడా తీసుకెళ్లలేదు. బాధితురాలు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త సిద్దయ్య పోలీసులను ఆశ్రయించారు. తప్పిపోయిన మహిళ 5.5 అడుగుల ఎత్తు, చామనఛాయ రంగు కలిగి ఉండి, ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ఇన్స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి దర్యాప్తు చేపడుతున్నారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

## కాటేదాన్ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

**బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్**




**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ మండల పరిధిలోని కాటేదాన్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి, బీజేపీ నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమా నికి హాజరైన సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ, గతంలో ఇలాంటి ఘటనల్లో పేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టులు చేసిన ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి చెందిన నేత కుమారుడు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బయటకు ఒకరినొకరు వ్యతిరేకిస్తున్నట్లు మాట్లాడుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం పరస్పర సహకారంతో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బండి భగీరథపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బి. వెంకటయ్య, పార్టీ సభ్యులు దీపక్, భిక్షపతి, రాజారెడ్డి, చంద్రయ్య, ప్రవీణ్, సచిన్, శశి, ఇమ్రాన్, ట్రాఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్య, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా మణికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా గండిపేట మండల విద్యాధికారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయలు ఎంఈఓ నిరంజన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించడం ద్వారా భావిభార నిర్మాణానికి బలమైన పునాదులు వేయవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. అలాగే విద్యార్థుల్లో విద్యా పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పని చేయానలి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్య, సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రోత్సమించారు. బడిబాట కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 15-5-2026


# నిప్పులు చెరిగే ఎండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేరా?

## పని ప్రదేశంలో రోజుకు రెండుసార్లు ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాల

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి






**ఆత్మకూరు(ఎం)మే14/క్రైమ్ మిర్రర్:** నిప్పులు చెరిగే ఎండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో పాలకులు, అధికారులు గోరంగా విఫలమయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి విమర్శించారు. పని ప్రదేశంలో ముఖ ఆధారిత ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా రోజుకు రెండు సార్లు ఫోటో తీయడం వల్ల సాంకేతిక సమస్యలతో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని “సదస్సు” మరియు “ధర్నా” కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదగిరి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చి కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. చట్టం మార్చి హక్కుగా ఉన్న పనిని అడుక్కునే విధంగా మార్చారని విమర్శించారు. చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం యాంత్రికరణ విధానాన్ని పెంచడం యంత్రాలకు పనులు కల్పించడం వల్ల ఉపాధి కూలీలకు పని కల్పించకుండా పథకాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా పని ప్రదేశంలో తాగునీరు, నీడ కోసం టెంటు, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్టు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఏపీఓలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం రేపు గ్రామీణ సమ్మెను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన మెమోరండం మోట కొండూరు మండల ఎంపీడీవో ఇందిరా గారికి అందించినారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు, సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరు ఆంజనేయులు పాల్గొని మాట్లాడగా అనంతరం 13 మందితో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లూరు శ్రీహరి, కాదూరి నరసింహులు, కొప్పుల సత్యలక్ష్మి, రేగు జానకీ ఎగిరి బాలమ్మ , గాజుల శ్రీనివాసు, కొల్లూరి సరిత, మారబోయిన సత్యలక్ష్మి, ఇట్టబోయిన వసంత, కొలుపుల సరూప, గిరిపోయిన గణేషు, బాలకొండ మంజుల, జంగ లక్ష్మి జూకంటి ప్రమీల బలగాని స్వరూప వంగపల్లి లావణ్య భువనగిరి అనసూర్య భూమండ్ల అంజమ్మ ఎగిడి బాలమ్మ వంగపల్లి నరసింహ రేవు జానకి మల్లపద్మ బుగ్గ అలివేలు బీరకాయ లక్ష్మిజింకల రమ భూమల భూలక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాలే ముద్దు

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి --- ఉన్నత శిఖరాలను దాటించండి....!

## రావిర్యాలలో ఘనంగా విద్యా వారోత్సవాల కార్యక్రమం

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- విద్యా వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా ప్రమాణాల అభివృద్ధి మరియు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న “బడిబాట” కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం,డిజిటల్ బోధన, క్రీడలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుత.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు మరింత పెరిగి, ప్రభుత్వ



పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,జెడ్పీహెచ్ఎస్. (బాలుర) కాంగర రావిర్యాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మరు!

## పదేళ్ల రైతులను గోసపెట్టి.. ఇప్పుడు ‘సోల్లు’ పురాణమా?

## నాడు సంకెళ్లు వేసిన వారు నేడు కపట ప్రేమ చూపుతున్నారు

## ఏదులాపురం మున్సిపాలిటీ క్లస్టర్-1 ప్రజా దర్బార్ లోమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పదేళ్ల అధికార దాహంలో పేదవాడిని విస్మరించి, నాడు రైతుల చేతులకు సంకెళ్లు వేసిన వారు.. నేడు రంగు రంగుల అవతారాలతో వస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ‘ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక’ క్లస్టర్-1 సమావేశంలో ఆయన ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**నాడు వరి వేస్తే ఉరి.. నేడు కపట కన్నీరు!**

ప్రతిపక్షాల తీరును ఎండగడుతూ.. నాడు అధికారంలో ఉండి వరి వేస్తే ఉరి అని రైతులను భయపెట్టిన దొరవారు, నేడు రైతుల కోసం పోరాడుతున్నామంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. దోసెల్లో మొక్కలు పెట్టుకుని, కుండలకు పూతలు పూస్తూ ఫోటోలకు ఫోజులిస్తే ప్రజలు మోసపోరు. మీ పదేళ్ల పాలనలో అధికారులు ఏనాడూ పేదల వద్దకు రాలేదు, కానీ ఈనాడు మేమే స్వయంగా ప్రజల గడప వద్దకు వచ్చి అప్లికేషన్లు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.


**విషం కక్కుతున్న విపక్షాలు..**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఒంటి నిండా విషాన్ని నింపుకొని రోడ్ల వెంట విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. మూడు నాలుగు సార్లు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా మీకు జ్ఞానం రాలేదు. కుట్రలు, కుతంత్రాలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తే మీ కన్న కలలు కలలుగానే మిగిలిపోతాయని బీఆర్ఎస్ ను ఉద్దేశించి అన్నారు. ప్రజా దీవెనలు ఉన్నంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ ఏమీ చేయలేరన్నారు. హెచ్చరించారు.

**చేతల్లో చూపిస్తున్నాం..**

సోల్లు పురాణం చెప్పే ప్రభుత్వం మాది కాదు. చేతల ప్రభుత్వం. ఇప్పటికే 73 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులకు త్వరలోనే మరిన్ని శుభవార్తలు చెబుతాం. గత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కాగితాలకే పరిమితం చేస్తే, మేము ఒక్క రూపాయి అవినీతి లేకుండా ?5 లక్షల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ 15 వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు షాక్: అబ్బాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడి రాజీనామా..!






**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీకి అబ్బాపూర్ గ్రామంలో భారీ ఎదురుదెబ్బ తగిలింది.గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు జక్కుల ధనంజయ్ తన పదవికి మరియు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. పార్టీలో కనీస విలువలు లేకపోవడం మరియు నిరంతరం వివక్షకు గురికావడమే తన రాజీనామాకు ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. రైతు సమస్యలపై ఆగ్రహం.?రాజీనామా సందర్భంగా ధనంజయ్ ప్రస్తుత ప్రభుత్వ పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు:?ప్రభుత్వ వైఫల్యం: ప్రస్తుత ప్రభుత్వ విధానాలు రైతులను కోలుకోలేని విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.?ఐకేపీ సెంటర్ల సమస్య: ఐకేపీ (×ఖూ) సెంటర్లలో వడ్ల కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంతో పోలిక: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు పూర్తి భరోసా ఉండేదని, ఇలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్‌లోకి చేరిక.?కాంగ్రెస్‌ను వీడిన అనంతరం, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరి ప్రజల కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు ధనంజయ్ ప్రకటించారు. ప్రజల పక్షాన నిలబడటమే తన తదుపరి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# తుమ్మలది సుధీర్ఘ రాజకీయ ప్రస్థానం : శ్రీనివాస్ బాబు

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్లు

## తుమ్మల రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేక శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, మే 14 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదల కోసం, నిరు పేద రైతుల అభ్యున్నతికి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్ల పూర్తి చేసుకోవడం హర్షనీయమని వసంత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు అన్నారు. గురువారం ఆయన ఓ ప్రకటనలో ప్రకటనలో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తన రాజకీయ ప్రస్థానం అంతా రైతుల అభ్యున్నతికి, నిరుపేదల సంక్షేమం కోసమే సాగుతుందన్నారు. తన కలల మానస పుత్రిక సీతారామ ప్రాజెక్టు కోసం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో కొన్ని లక్షల ఏకరాల భూమి సస్యాశామలం అవుతుందని, రైతు ఆనందమే దేశానికి ఆయుష్షు అని నమ్మే నిజమైన ప్రజా నాయకుడు తుమ్మల నాగేశ్వర్ రావు అనడంలో సందేహం లేదన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో నిరుపేదల ఆకలి తీర్చడం కోసం, రైతుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం గా ఆయన ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణా రాజకీయాల్లో ఆయనది తనదైన ప్రత్యేక ముద్ర కనిపిస్తుందన్నారు. తుమ్మల నాగేశ్వర్ రావు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారని, మరెన్నో పదవులకు వన్నే తెచ్చారన్నారు. కేవలం ఖమ్మం జిల్లాకే కాకుండా రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిన తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా 40 ఏళ్ల మైలు ని చేరుకోవడం ఆయన నిస్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు.

# బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, మే14 (క్రైమ్ మిర్రర్) :** మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జన్మదిన సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకులు తెల్ల హరికృష్ణ ఆయనను కలసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పటేల్స్ మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజేందర్, రాకేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరూ సస్పెండ్ చేయలేదు:తొర్ర విష్ణు

**ఆత్మకూరు(ఎం),మే14/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్ర విష్ణు పత్రికలకు నన్ను కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరూ సస్పెండ్ చేయలేదు. నేను చిన్నప్పటి నుంచే కాంగ్రెస్ వాదిని గురువారం రోజు ఒక చోట కూర్చున్న ఫోటో తీసుకుని, అక్కడ ఉన్న వారికీ తెలియకుండా ప్రెస్ నోట్ విడుదల చేసి నన్ను సస్పెండ్ చేస్తున్నామని ప్రచారం చేయడం విడ్డూరం.ఇంతకు ముందు ఎలక్షన్స్ లో కల్లూరి రామచంద్ర రెడ్డితో కలిసి పని చేసి, కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ పొందిన బూడిద బిక్షమయ్యకి వ్యతిరేకంగా పనిచేసి,ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చిన వారు, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మండల కేంద్రంలో గెలిచిన తర్వాత అధికార ఆశతో మళ్లీ కాంగ్రెస్‌లో చేరి, తాత్కాలిక గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకోబడి 6--7 సంవత్సరాలుగా అదే పదవిలో కొనసాగుతున్నారు. నేను గ్రామ శాఖ అధ్యక్షుడిని మార్చాలని పదేపదే అడగడం మా కార్యకర్తలు అడగడం, అలాగే మా మాజీ జడ్పీటీసీకి పిఎసిఎస్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరడం వల్లే నాపై వ్యక్తిగత కక్షతో ఈ ప్రచారం చేస్తున్నారు.నేను ఫోటోలో ఉన్న వారిని తెలుసుకున్నాను. కానీ ఆ ఫోటో ఆధారంగా ఇలాంటి ప్రెస్ నోట్ విడుదల చేస్తారని మాకు కూడా తెలియదు అని వారు అన్నారు.మీరు నిజంగా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఉన్న నాయకులైతే, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఎవరు మద్దతు ఇవ్వలేదో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలందరికీ తెలుసు. దమ్ము, ధైర్యం ఉంటే కార్యకర్తల మీటింగ్ పెట్టి పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై చర్యలు తీసుకోండి. కానీ ఆధారాలు లేకుండా నాపై ఆరోపణలు చేయడం సరైంది కాదు.మొన్న జరిగిన ఎన్నికల్లో మీ సొంత వార్డును కూడా గెలిపించుకోలేని మీరు, సొంతంగా 10 ఓట్లు వేయించని మీరు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టాల్లో ఉన్నప్పుడు కనీస సహాయం కూడా చేయని మీరు, గ్రామంలో ఎమ్మెల్యే పైన ఎవరైనా అవమాన వాక్యాలు చేస్తే స్పందించని నువ్వు గ్రామ శాఖ అధ్యక్షునిగా ఉంటూ నన్ను సస్పెండ్ చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదం.మా మాజీ జడ్పీటీసీకి పిఎసిఎస్ చైర్మన్ పదవి ఇవ్వాలని నేను కోరినందుకే నన్ను సస్పెండ్ చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారు. మీరు ఒకవేళ నా మీద ఏదైనా చర్యలు తీసుకోవాలి అనుకుంటే మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,జిల్లా కార్యదర్శి,మండల కమిటీ,జిల్లా కమిటీ ఉన్నారు వాళ్ళందరితో సమావేశం ఏర్పాటు చేసి నా పై ఏమైనా చర్యలు ఉంటే తీసుకోగలరు అని తొర్ర విష్ణు అన్నారు.

## ఘనంగా డా. పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ**

**అన్నప్రసాదంతో సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**



**కూకట్ పల్లి, మే 14 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఉద్యమ రథసారథి, రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. పిడమర్తి రవన్న జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీతో పాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. డా. పిడమర్తి రవన్న తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతే ఆయన ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మల్లేష్, విఠల్, పోశాల రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు. "సేవే మహత్తరమైన జన్మదిన వేడుక"డా. పిడమర్తి రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు కట్టుబడి ఉంటామని నిర్వాహకులు తెలిపారు.

## వి హనుమంత్ రావు నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు



**కూకట్ పల్లి, మే 14 (క్రైమ్ మిర్రర్) :** బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం మంత్రివర్గ హోదాతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రాష్ట్ర బీసీ నాయకులు పోతుల రాజేందర్ పటేల్, రాకేష్ పటేల్. నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ బీసీ సమాజానికి దశాబ్దాలుగా అండగా నిలిచిన హనుమంత రావు అనుభవం, పోరాటం ఈ కొత్త బాధ్యతలో బీసీల అభివృద్ధికి మరింత ఊతమివ్వాలని ఆకాంక్షిస్తున్నాం. ఆయన సేవలు, సలహాలు తెలంగాణ బీసీల ఆత్మగౌరవాన్ని, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నాం.

## రావిర్యాల కొంగర ఖుర్దు రెవెన్యూలో రేడియల్ రోడ్డుకోసం భూ సేకరణ

**రైతుల సందేహాలను నివృత్తి చేసిన ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి**





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం కొంగరాఖుర్దు రెవిన్యూ గ్రామాల పరిధి లో రేడియల్ రోడ్ కోసం భూములు సేకరిస్తున్నందున గురువారం సదరు రైతులతో ఉదయం 11 గంటలకు జెడ్పీ హై స్కూల్ రావిర్యాల లో రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, జగదీశ్వర్ రెడ్డి కందుకూరు ఆధ్వర్యం లొ గ్రామ సభ నిర్వాయించారు.ఈ యొక్క కార్యక్రమంలో భూమి సేకరిస్తున్న రెడీయల్ రోడ్ విషయం మరియు ప్రాముఖ్యత రైతులకు /ప్రజలకు వివరించి, రైతుల సందేహలను నివృత్తి చేసారు. రైతు అభిప్రాయాలు మరియు భూసేకరణ చెట్టం 2013 అనుసరించి తగు నాయ్యం చేస్తాను అని చెప్పటం జరిగింది. రైతుల సమస్యలను అభిప్రాయాలను పై అధికారులకు తెలియపరచి తగిన న్యాయం చేస్తామన్నారు, ఈ యొక్క గ్రామ సభ లొ కందుకూరు ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి, డి టి రాజు, మహేశ్వరం గిర్ధవార్ రాజు రెడ్డి , కొంగరకూర్ద్ జి పి ఓ అరుణ్ కుమార్, ఎచ్ ఏం డి ఎ అధికారులు రాజివ్ మరియు దివ్య రెడ్డి, రావిర్యాల రైతులు పాల్గొన్నారు.

# గౌతమ్ నగర్ పైప్ లైన్ రోడ్డు లో గత 20 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు

**నివాసితుల పేర్లు ఓటు హక్కు జాబితాలను తొలగించడం అన్యాయం**

**16 బూత్‌లను పునరుద్ధరించి, ప్రజలకు ఓటు హక్కు కల్పించాలి**

**జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్**

**కూకట్ పల్లి, మే 14 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు ప్రాంతానికి సంబంధించిన 16 పోలింగ్ బూత్‌లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వెరిఫికేషన్‌లో భాగంగా 2002 సంవత్సరం ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల తొలగింపునకు గురై, వేలాది మంది ఓటర్ల పేర్లు జాబితా నుండి గల్లంతైన విషయంపై గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. 2002 ఓటరు జాబితాలో బూత్ నం. 351 నుండి 366 వరకు గల 16 బూత్‌లు లేకపోవడంతో ప్రస్తుతం గౌతమ్‌నగర్‌లో నివసిస్తున్న ప్రజలు ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ తీవ్ర సమస్యపై



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతే నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మాట్లాడుతూ "గౌతమ్‌నగర్ కాలనీ ఉద్భవించినప్పటి నుండి ఈ ప్రజలందరూ ఇక్కడే స్థిర నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్లుగా ఓటు హక్కు వినియోగించు కుంటున్న వీరి పేర్లు 2002 జాబితా పేరుతో తొలగించడం అన్యాయం. ఓటు హక్కు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ 16 బూత్‌లను పునరుద్ధరించి, ప్రజలకు ఓటు హక్కు కల్పించాలి" అని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్యను ప్రాధాన్యతగా తీసుకొని నిబంధనల ప్రకారం వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంచి బిక్షపతి అడ్వకేట్ మసూద్, సలావుద్దీన్, జహంగీర్ నషూ ఖాన్, కైసర్, రెహ్మాన్, జావేద్, జాఫర్ డేవిడ్ సురేందర్ తదితర గౌతమ్‌నగర్‌వాసులు పాల్గొన్నారు.



## ఈ ప్రజా ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధికి తోడుగా ఉంటుంది

**సీఎం రేవంత్ రెడ్డి ధర్మాన్ని కాపాడడంలో, బ్రాహ్మణుల సమాజ అభ్యున్నతికి ఎల్లపుడు కృషి చేస్తారు**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, మే 14 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఈ పరిశ్రమలు ఉ వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా బసవరాజ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ గార్ల పదవి బాధ్యతల స్వీకార మహోత్సవం వసంత్ విహార్ ఫంక్షన్ హాల్, నాగోలు లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ




సలహాదారులు హార్కర వేణుగోపాల్ రావు, స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి తో హాజరై వారికి శాలువాలతో సత్కారించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అనంతరం బ్రాహ్మణ సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీధర్ బాబు నాయకత్వంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు సహకరించి ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేసి సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణ సంఘాలు, ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జూన్‌లో వనజీవి రామయ్య స్మారక వనానికి శంకుస్థాపన

**మంత్రి పొంగులేటి హామీ...**
**కలెక్టర్‌కు ఆదేశాలు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పర్యావరణ పరిరక్షణే శ్వాసగా, కోటి మొక్కలే ప్రాణంగా జీవించిన పద్మశ్రీ వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వచ్చే నెల జూన్ లో స్మారక వనానికి అంకురార్పణ చేయనున్నట్లు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామయ్య సతీమణి జానమ్మ మంత్రిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా ఆయన సానుకూలంగా స్పందించారు. రామయ్య సేవలను స్మరించుకుంటూ జూన్‌లో స్మారక చిహ్నానికి శంకుస్థాపన చేస్తామని, జానమ్మకు ప్రభుత్వ పింఛను అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. స్మారకం కోసం తక్షణమే స్థలాన్ని సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 'వృక్షోరక్షితి రక్షిత:' అనే నినాదాన్ని తన జీవితాంతం ఆచరించిన రామయ్య సేవలు చిరస్మరణీయమని, వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ బోధన

**సర్పంచ్ బోయిన వేణు**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ బోధన జరుగుతుందని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు. నేలకొండపల్లి మండలంలోని రాయగూడెం ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడిబాట కార్యక్రమం ను నిర్వహించారు. ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు ప్రభుత్వం అందించే పథకాల గురించి వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నారని అన్నారు. మధ్యాహ్నం భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు అనేక కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రవేట్ మోజులో పడి విద్యార్థుల జీవితాలను నాశనం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ్కుమార్ కమిటి చైర్మన్ కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.నాగేశ్వరరావు, ఉషశ్రీ, శారధ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.